www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
విజయ దశమి శుభాకాంక్షలు

శనివారం | 12-10-2024 | పేజీలు: 8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 21 సంచిక (Issue) : 194 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: ఉ. 9.15 -10.47; దుర్ముహూర్తం: ఉ. 6.11-7.44; అమృతఘడియలు: రా. 6.28-8.00; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51 | ఒంగోలు

Ongole | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | | Nallagonda | Nizamabad and Bengaluru

రబీ సాగుకు ఊతం

- జిల్లావ్యాప్తంగా వర్షం
- పలుచోట్ల భారీగానే..
- ఖరీఫ్ పైర్లకూ ఉపయుక్తం

ఒంగోలు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రబీ సాగు ఊపందుకోనుంది. తాజాగా కురుస్తున్న వర్షాలు అందుకు ఉపకరించనున్నాయి. జిల్లాలో సాధారణ వార్షిక వర్షపాతం 777.9 మి.మీ కాగా ఒక్క అక్టోబరులోనే అందులో ఇంచుమించు 26శాతానికిపైగా కురుస్తుంది. అలా అక్టోబరులో 205మి.మీ సాధారణ వర్షపాతం కాగా గడిచిన రెండు రోజుల్లో సుమారు 26.10 మి.మీ నమోదైంది. పలు మండలాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. శుక్రవారం ఉదయానికి 24 గంటల వ్యవధిలో సగటున 18.40 మి.మీ వర్షపాతం నమోదైంది. గరిష్ఠంగా ఒంగోలులో 45.2 మి.మీ కురిసింది. పుల్లలచెరువు మండలంలో 41.8, నాగులుప్పలపాడులో 41.4, తాళ్లూరులో 38.2, టంగుటూరులో 36.4, దొనకొండలో 31.0, కనిగిరిలో 30.60


తర్లుపాడు మండలం సీతానాగులవరం సమీపంలో వాగు వద్ద రోడ్డుమీద నుంచి ప్రవహిస్తున్న నీరు

మి.మీ. పడింది. మరో 15 మండలాల్లో 15 నుంచి 30 మి.మీ వర్షపాతం నమోదైంది. అంతేకాక తెరలు, తెరలుగా జల్లులు పడుతున్నాయి. అలా వర్షం కురవడం సాగుకు లాభించనుంది. జిల్లాలో దాదాపు లక్షా 60వేల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో కంది, పత్తి, మిర్చి, వరి ఇతరత్రా ఖరీఫ్‌లో వేసిన పైర్లు సాగులో ఉన్నాయి. వాటికి తాజా వర్షం బాగా ఉపకరించనుంది.

ఊపందుకోనున్న నాట్లు

రబీ సీజన్ ఈనెల ఆరంభం నుంచి ప్రారంభం కాగా తాజా వర్షాలతో ఆ పంటల సాగు ఊపందుకోనుంది. జిల్లాలో రబీ సీజన్‌లో లక్షా 61వేల హెక్టార్లలో వివిధ రకాల పంటలు సాగవుతాయి. ప్రధానంగా పొగాకు, శనగ, వరి, మిర్చి, మొక్కజొన్న, మినుము, అలసంద వంటి వాటిని సాగు చేస్తారు. ప్రస్తుత వర్షాలతో పశ్చిమప్రాంతంలో పొగాకు, మిర్చి నాట్లు ఊపందుకోనున్నాయి. బోర్లు, బావుల కింద వరి నాట్లు ముమ్మరంకానున్నాయి. అలాగే సాగర్ ఆయకట్టులో ఇప్పటికే నారు పెరిగి ఉన్న ప్రాంతంలో వరి నాట్లు వేయనున్నారు. ఇక తూర్పుప్రాంతంలో అధికంగా వేసే పొగాకు, శనగ, మిర్చి సాగుకు వీలుగా దుక్కుల దున్నకం పనులు రైతులు చేపట్టనున్నారు. మినుము, అలసందతోపాటు మెట్ట భూముల్లో ఇతర పైర్లను వేయనున్నారు. మొత్తంగా తాజా వర్షాలు రబీ సాగుకు ఊతం ఇవ్వనున్నాయి.


ఒంగోలులోని మస్తాన్‌దర్గా సెంటర్ వద్ద కలిసిన మూడు కళారాల ఊరేగింపు



జయహో దుర్గా

- వైభవంగా దసరా సంబరం
- కనులపండువగా కళారాల ఉత్సవం

ఒంగోలు(కల్చరల్), అక్టోబరు 11 : దసరా నవరాత్రి ఉత్సవాలను జిల్లావాసులు ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఒంగోలు నగరానికి అమ్మవారి కళారాల ఊరేగింపుతో పండుగ కళ వచ్చింది. దేశంలో కోల్‌కతా తర్వాత ఈవిధమైన ఊరేగింపు నగరంలోనే జరుగుతుంది. దాదాపు వంద సంవత్సరాలుగా ఈ ఆచారం కొనసాగుతోంది. ఈ సంవత్సరం గురువారం రాత్రి మూడు కళారాలు, శుక్రవారం రాత్రి మూడు కళారాల ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం రాత్రి పార్వతీ దేవి, నరసింహస్వామి, గాయత్రి అమ్మవారి కళారాల ఊరేగింపు పూర్తయ్యింది. శుక్రవారం రాత్రి మొదలైన మహిషాసురమర్దిని, పోలేరమ్మ తదితర కళారాల ఊరేగింపు శనివారం ఉదయం వరకూ కొనసాగింది. కళారాలు స్థానిక మస్తాన్‌దర్గా సెంటర్‌కు చేరుకోగా వందలాదిమంది ప్రజలు సంబరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారుల వేషధారణలు, నృత్యాలు ప్రజలను అలరించాయి.

డీపీవో కార్యాలయ పూర్వ ఏవో సస్పెన్షన్

ఒంగోలు(కలెక్టరేట్), అక్టోబరు 11: జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయ పూర్వ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో) ఎన్.శివప్రసాద్‌పై ఎట్టకేలకు వేటు పడింది. ఆయన్ను సస్పెండ్ చేస్తూ పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ వీఆర్. కృష్ణతేజ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు ఇచ్చారు. జిల్లాలోని గ్రేడ్-5,6 (సచివాలయ కార్యదర్శులు) ఉద్యోగుల బదిలీల ఆర్డర్లలో జరిగిన అవినీతి, అక్రమాలపై 'ఆంధ్రజ్యోతి'లో వరుసగా ప్రచురించిన కథనాలతో కలెక్టర్ తమీమ్ అన్సారియా విచారణకు ఆదేశించారు. ఫారెస్టు సెటిల్‌మెంట్ ఆఫీసర్ (స్పెషల్ డిప్యూటీ కలెక్టర్) లోకేశ్వరరావును విచారణాధికారిగా నియమించారు. ఆయన విచారించి నివేదికను కలెక్టర్‌కు అన్సారియాకు అందజేశారు. పరిశీలించిన ఆమె దాన్ని పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్‌కు పంపారు. వెంటనే స్పందించిన ఆయన.. పూర్వ ఏవో శివప్రసాద్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే జూనియర్ అసిస్టెంట్ కిషోర్, డిజిటల్ అసిస్టెంట్ సాయిలను సస్పెండ్ చేశారు. మరోవైపు ఉద్యోగుల బదిలీల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసు నమోదుకు జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకటనాయుడు ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

171 మద్యం దుకాణాలు.. 3,449 దరఖాస్తులు

- ముగిసిన గడువు
- రాష్ట్రంలో జిల్లా 12వ స్థానం
- దరఖాస్తుల ద్వారా రూ.68.98 కోట్లు
- లైసెన్స్ ఫీజు ద్వారా రూ.106 కోట్ల ఆదాయం

ఒంగోలు(క్రైం), అక్టోబరు 11: మద్యం షాపుల కోసం దరఖాస్తుల దాఖలు గడువు ముగిసింది. ఎక్సైజ్ అధికారులు ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రాలేదు. జిల్లాలో మొత్తం మద్యం దుకాణాలు 171 ఏర్పాటు చేస్తుండగా, అందుకు సంబంధించి 3,449 దరఖాస్తులు వచ్చాయి. అధికారులు మాత్రం 5వేల పైచిలుకు వస్తాయని అంచనా వేశారు. దరఖాస్తు ఫీజు ద్వారా రూ.68.98కోట్లు, లైసెన్స్ ఫీజు ద్వారా రూ.106 కోట్ల ఆదాయం రానుంది.


ఒంగోలు ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న డీసీ హేమంత్ నాగరాజు

తొలుత ఈనెల 8 వరకు మందకొడిగా దరఖాస్తులు వచ్చాయి. దీంతో తుది గడువును 9 తేదీ నుంచి 11 వరకూ పొడిగించారు. ఈమేరకు ఈనెల 8కి 1,296, 9తేదీకి 2,168, 10తేదీన 2,510, తుది గడువు అయిన 11తేదీకి 3,449 వచ్చాయి. ఎక్కువ మంది 2017లో మద్యం దుకాణాలు నిర్వహించిన వారు దరఖాస్తులు వేశారు. రాష్ట్రంలో ప్రకాశం జిల్లా దరఖాస్తుల ర్యాంకింగ్‌లో 12 స్థానంలో ఉంది. ఒంగోలు ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో ఆఫ్‌లైన్ ద్వారా చేపట్టిన దరఖాస్తు ప్రక్రియను ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగరాజు పరిశీలించారు.

సర్కిళ్ల వారీగా వచ్చిన దరఖాస్తుల వివరాలు

ఒంగోలు ఎక్సైజ్ సర్కిల్‌లో 34 దుకాణాలకు 605, చీమకుర్తిలో 16కి 352, సింగరాయకొండలో 14కి 385, పొదిలిలో 16కి 297, దర్శిలో 23కి 377, మార్కాపురంలో 13కి 321, కనిగిరిలో 19కి 388, గిద్దలూరులో 13కి 231, కంభంలో 10కి 240, వై.పాలెంలో 13కి 253 దరఖాస్తులు వచ్చాయి. శుక్రవారం రాత్రి 7 గంటల వరకు ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణకు గడువు ఉండగా ఆయా సర్కిల్ కార్యాలయాలకు వచ్చిన వారు 8 గంటల వరకూ సమర్పించారు. అయితే ఆన్‌లైన్‌లో రాత్రి 12 గంటల వరకు వెబ్‌సైట్ అందుబాటులో ఉండటంతో కొంతమంది అటు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

దసరా వచ్చిందయ్యో!

జమ్మిచెట్టును పూజించటం ఐశ్వర్యకారకం
పార్వేటకు సిద్ధమైన పలు దేవాలయాల ఉత్సవమూర్తులు
నేడు దసరా పండుగ

ఒంగోలు(కల్చరల్), అక్టోబరు 11: సనాతన హిందూ ధర్మంలో ఒక్కో పండుగకు ఒక్కో ప్రత్యేకత ఉంది. కొన్ని పండుగలు ఆయా దేవతల అనుగ్రహం కోసం జరుపుకునేవి అయితే, కొన్ని పండుగలు మన సంప్రదాయాలను ప్రతిబింబించేవి. అయితే దసరా పండుగ మాత్రం ఇటు దేవతారాధన, సంప్రదాయ పరిరక్షణతోబాటు సాధించిన విజయానికి సంకేతంగా, రాబోయే కాలంలో విజయాలను చేకూర్చేదిగా పేర్కొనటం జరిగింది. ఆశ్వయుజమాసం ప్రారంభం నుంచి తొమ్మిది రోజుల తర్వాత వచ్చే శ్రవణానక్షత్రంతో కూడిన 'దశమి' రోజున ఈ పండుగను జరుపుకోవటం ఆనవాయితి. శ్రవణా నక్షత్రంతో కూడిన ఈ దశమి సకల విజయాలను చేకూర్చేది కనుక దీనికి 'విజయదశమి' అనే పేరువచ్చింది. ఇందుకు మన పురాణాల్లో సైతం అనేక తార్కాణాలున్నాయి. దశకంఠుడైన రావణాసురుని మీద త్రేతాయుగంలో శ్రీరాముడు విజయం సాధించింది ఈరోజునే. అదేవిధంగా బ్రహ్మదేవుడిచ్చిన వరగర్వంతో అనేక అకృత్యాలకు పాల్పడుతున్న మహిషాసురుడనే రాక్షసుడిని శక్తిస్వరూపిణియైన దుర్గాదేవి సంహరించి ఈ విజయదశమి రోజునే. అందుకే ఆమె మహిషాసురమర్ధిని రూపంలో ఈ రోజున పూజిస్తాం. అదేవిధంగా విజయదశమి రోజునే పాండవులు కురుక్షేత్ర సంగ్రామం ప్రారంభించి కౌరవులమీద విజయం సాధించారు. ఇక దేవదానవులకు మధ్య జరిగిన క్షీరసాగరమధనంలో అమృతం ఉద్భవించింది కూడా విజయదశమి రోజునే అని ఇతిహాసాలు పేర్కొంటున్నాయి. సాధారణంగా మనం ఏపనైనా ప్రారంభించాల్సి వచ్చినపుడు తిథి, వారం, తారాబలం, గ్రహబలం, ముహూర్తం మొదలైనవి చూస్తాము. అయితే వీటితో పనిలేకుండా ఆశ్వయుజ శుక్ల దశమి, శ్రవణా నక్షత్రం కలిసిన సమయంలో ఏ పని ప్రారంభించినా విజయం తథ్యమని 'చతుర్వర్గ చింతామణి' గ్రంథం చెబుతుంది.

జమ్మిచెట్టు పూజ జయానికి సంకేతం

విజయదశమి రోజున జమ్మిచెట్టును పూజించటం ఐశ్వర్యదాయకమని శాస్త్రాలు చెబుతున్నాయి. పాండవులు అజ్ఞాతవాసంలో తమ ఆయుధాలను జమ్మిచెట్టుపైనే ఉంచారు. అజ్ఞాతవాసం పూర్తికాగానే జమ్మిచెట్టును పూజించి ఆయుధాలను తీసుకున్నారు. జమ్మిచెట్టు ఐశ్వర్యాన్ని, విజయాన్ని ఇచ్చేది కనుక ఆ చెట్టులో కొలువుండే దేవత 'అపరాజితాదేవి'గా పేర్కొన్నారు. జమ్మిచెట్టును పూజిస్తే పరాజయమనేది ఉండదు. అందుకే దసరా రోజున జమ్మిచెట్టును ప్రజలు పూజిస్తారు. జమ్మిచెట్టు కొమ్మను తీసుకువచ్చి ఇంట్లో దేవుని మందిరంలో ఉంచి దసరా రోజున పూజిస్తే సకల శుభాలు కలుగుతాయి. శని దోషనివారణ కూడా జరుగుతుందని జ్యోతిష్యశాస్త్రంలో పేర్కొంది. ఒకప్పుడు జమ్మిచెట్టు కాడలను రాపిడి చేయటం ద్వారా అగ్నిని పుట్టించి యజ్ఞం చేసేవారు.

నగరంలో పార్వేట

ప్రతి ఏడాది దసరా పండుగ సందర్భంగా ఒంగోలు నగరంలో అత్యంత వైభవోపేతంగా పార్వేట ఉత్సవాన్ని జరుపుకోవటం ఆచారం. విజయానికి సంకేతమైన శమీ వృక్షం(జమ్మిచెట్టు)ను పూజించటానికి దేవతలందరూ ఈ విజయదశమి రోజున కదలివచ్చారనటానికి సంకేతంగా నగరంలోని అన్ని చిన్నా పెద్ద దేవాలయాల నుంచి శనివారం సాయంత్రం దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలను కన్నులపండుగ్గా అలంకరించి, మేళతాళాలతో నగరోత్సవం చేసి జమ్మిచెట్టు దగ్గరకు తీసుకువస్తారు. ఇదొక తిరునాళ్లను తలపించే ఉత్సవం. ఇందుకోసం ఇప్పటికే ఆయా దేవాలయాల వారు ఏర్పాట్లు పూర్తి చేశారు. పార్వేట రోజు స్థానిక లాయరుపేట జమ్మిచెట్టు బజారులో ఉన్న జమ్మిచెట్టు వద్దకు దేవతామూర్తులను తీసుకురావటం ఎన్నో దశాబ్దాలుగా జరుగుతోంది. అయితే ఇటీవల కొన్నేళ్లుగా గాంధీరోడ్డులో సైతం ఈ పార్వేటను ఘనంగా నిర్వహిస్తున్నారు.

బొమ్మల కొలువు సందడి

ఇక దసరా పండుగ రోజు అనేక ఇళ్లలో సందడి చేసేది 'బొమ్మల కొలువు'. చాలా మందికి ఇది తరతరాలుగా ఆచారంగా వస్తుంటుంది. వివిధ దేవతలు, కొండపల్లి బొమ్మలు పై మెట్టుపై మధ్యలో అమ్మవారి ప్రతిమను, కలశాన్ని ఉంచుతారు. అనంతరం పూజించి వివిధ రకాల నివేదనలను సమర్పిస్తారు. ఈ సందర్భంగా జరిగే పేరంటం ప్రతి ఇంటిలోను సందడిని నెలకొల్పుతుంది.

ధరలు రెట్టింపు

దసరా పండుగ సందర్భంగా శుక్రవారం ఉదయం నుంచే నగర ప్రజలు పూలు, పండ్లు, మామిడాకులు వంటివి కొనుగోలు చేస్తూ కన్పించారు. ఇక సాధారణ రోజుల కన్నా వీటి ధరలు దాదాపు రెండు రెట్లు అధికంగా ఉన్నాయని వారు చెబుతున్నారు. అంతేకాకుండా కూరగాయల ధరలు సైతం పెరిగాయి.



చెన్నకేశవస్వామి ఆలయంలో మహిషాసురమర్ధినిగా అమ్మవారు



ఒంగోలులో పూలు కొనుగోలు చేస్తున్న ప్రజలు



గాంధీరోడ్డులో రద్దీ

ఆగని గ్రానైట్ అక్రమ దందా

అక్రమంగా తరలిస్తున్న రెండు కంటైనర్లు పట్టివేత
సూత్రధారి ఓ కార్పొరేటర్ కుమారుడు

ఒంగోలు(క్రైం), అక్టోబరు 11 : గ్రానైట్ అక్రమ దందా కొనసాగుతోంది. ఇటీవల కలెక్టర్ హైలెవల్ కమిటీ వేసి అక్రమ దందాకు ముకుతాడు వేయాలని ఆదేశాలు ఇచ్చారు. అయినా గ్రానైట్, గ్రావెల్ అక్రమ రవాణా ఆగడం లేదు. చీమకుర్తి మండలం రామతీర్థం నుంచి కంటైనర్ లారీలు తరలివెళుతున్నాయి. గ్రానైట్ లారీలను అక్రమంగా తరలించేందుకు ఓ ముఠా ఇంకా పనిచేస్తోంది. ఆ ముఠా కనుసన్నల్లోనే వాటిని తరలిస్తున్నారు. ఒంగోలులోని ఓ కార్పొరేటర్ కుమారుడు సూత్రధారిగా వ్యవహరిస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఈ నెల 8వతేదీ అర్ధరాత్రి సంతనూతలపాడు, పేర్నమిట్ట మధ్యలో రెండు గ్రానైట్ కంటైనర్లు, రెండు కంకర లారీలు బిల్లులు లేకుండా వెళ్తుండగా ఒంగోలు రూరల్ సీఐ ఎన్.శ్రీకాంత్‌బాబు తనిఖీ చేసి సీజ్ చేశారు. అయితే అధికారులు పట్టుకోగానే అక్కడ యజమానులు మారిపోతున్న పరిస్థితి. గుర్తుతెలియని వారిని రంగంలోకి దింపి మైనింగ్‌కు చెల్లించాల్సిన రాయల్టీ చెల్లించి లారీలను తీసుకెళుతున్నారు. ముఠా వెనక చక్రం తిప్పే పెద్దలు మాత్రం ఉన్నతాధికారుల వద్ద పైరవీలు చేసి తక్కువ జరిమానాలు వేయిస్తున్నారని తెలుస్తోంది.



సీజ్ చేసిన గ్రానైట్ కంటైనర్లు

అక్రమ రవాణాకు అడ్డదారులు

మైనింగ్ అధికారులు హడావుడిగా రెండు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. అక్రమ దందాను అడ్డుకట్ట వేసేందుకు సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట, పొదిలి మండలం ఉప్పలపాడుల వద్ద చెక్‌పోస్టులను రెండురోజుల క్రితం ఏర్పాటు చేశారు. అయినా సరే సదరు ముఠా అడ్డదారుల నుంచి గ్రానైట్‌ను అక్రమంగా తరలిస్తున్నారు. చీమకుర్తి నుంచి పాటిమీదపాలెం, పల్లామల్లి, నేకునంబాదు, దొడ్డవరం నుంచి పంపేస్తున్నారు. ఇలా పొదిలివైపు కూడా చీమకుర్తి నుంచి ఇతర మార్గాల ద్వారా అక్రమ రవాణా చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రిపూట ఈ వ్యవహారం నడుస్తోంది. దసర పండుగ సందర్భంగా సెలవులు కావడంతో గురువారం రాత్రి నుంచే అక్రమార్కులు వేగం పెంచారు.

కంటైనర్లు, గ్రావెల్ లారీలు సీజ్ - సీఐ శ్రీకాంత్

ఎలాంటి బిల్లులు లేకుండా గ్రానైట్ స్లాబ్‌లు తరలిస్తున్న రెండు కంటైనర్లు, రెండు కంకరు లారీలను సీజ్ చేశాం. సంతనూతలపాడు-పేర్నమిట్ట మధ్యలో ఈ లారీలను సీజ్ చేశాం. మైనింగ్ అధికారులకు రాశాము. రాయల్టీ చెల్లించి కంకరు లారీలను తీసుకెళ్లారు. ఇంకా గ్రానైట్ లారీలు మా స్టేషన్ వద్ద ఉన్నాయి.

వరద బాధితులకు రూ1.27 కోట్ల విరాళం

ఎమ్మెల్యే బీఎన్ నేతృత్వంలో లోకేష్‌కు అందజేత ● సగం సమకూర్చిన టీడీపీ ఎస్ఎన్‌పాడు నేతలు ● రూ.60లక్షలు అందించిన గ్రానైట్ ప్రతినిధులు



విరాళాలను అందజేసిన నియోజకవర్గ నేతలతో లోకేష్, ఎమ్మెల్యే బీఎన్



మంత్రి లోకేష్‌కు చెక్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే బీఎన్, గ్రానైట్ వ్యాపారులు

ఒంగోలు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): గత నెలలో సంభవించిన వరదల్లో తీవ్రంగా నష్టపోయిన విజయవాడ నగరవాసులను ఆదుకునేందుకు సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ శ్రేణులు భారీ విరాళం అందజేశారు. ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ నేతృత్వంలో మొత్తం రూ.1,27,34,809ను శుక్రవారం టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి మంత్రి నారా లోకేష్‌కు అందజేశారు. వరద బాధితులకు బాసటగా నిలవాలని ఎమ్మెల్యే తన నియోజకవర్గ ప్రజలకు 20 రోజుల క్రితం విజ్ఞప్తి చేశారు. దానిపై స్పందించిన పలువురు మండల, గ్రామ స్థాయి నాయకులు తమ వంతుగా ఇవ్వడంతోపాటు సామాజికంగా వసూలు చేశారు. అలా రూ.67.35 లక్షలు రాగా మరో రూ.60లక్షల మొత్తాన్ని చీమకుర్తి ప్రాంత గ్రానైట్ పరిశ్రమ ప్రతినిధులు సమకూర్చారు. ఆ మొత్తం రూ.1.27 కోట్లను నియోజకవర్గ నాయకులు, గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి వెళ్లి మంత్రి లోకేష్‌కు శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే అందజేశారు. లోకేష్‌ను కలిసిన వారిలో బొమ్మాజీ అనిల్, బొమ్మినేని రామాంజనేయులు, మన్నం ప్రసాద్, వీరయ్యచౌదరి, మద్దినేని హ రి బాబు, మండవ జయంత్‌బాబు, సుమతి, జి. రాఘవరావు, మనోజ్, స్వాములు ఉన్నారు.

బియ్యం స్టాక్ లేదు.. 5 కిలోలు తీసుకోండి !

- లేదంటే వేలిముద్రలు వేయండి.. వచ్చే నెలలో ఇస్తాం
- ఒంగోలులోని శివారుకాలనీల్లో రేషన్‌డీలర్ల దందా

ఒంగోలు(కలెక్టరేట్), అక్టోబరు 11: "రేషన్ బియ్యం స్టాక్ లేదు. మాకు తక్కువగా వచ్చాయి. కావాలంటే ఐదు కిలోలు ఇస్తాం. వేలిముద్రలు వేయండి..కావాలంటే వచ్చేనెలలో చూసుకుందాం. అవి కూడా వద్దంటే వేలిముద్రలు మాత్రం వేయండి. ఇక మేమే చెప్పేది ఏమి లేదు.." అంటూ కార్డుదారులకు రేషన్‌డీలర్లకు చెప్తున్న మాటలు. జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరం శివారుకాలనీల్లో డీలర్లు వ్యవహరిస్తున్న తీరు ఈ విధంగా ఉంది. రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక నిత్యావసర సరుకులను పేదలకు అందించేందుకు ఒక వైపు కసరత్తు చేస్తుంటే మరో వైపు స్థానికంగా డీలర్లు అనుసరిస్తున్న విధానాలు అనుమానాస్పదంగా ఉంటున్నాయి. రేషన్ షాపు పరిధిలో ఎన్ని కార్డులు ఉంటే వాటి ప్రకారం ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున బియ్యం ఇస్తే వాటిని పంపిణీ చేసేందుకు సుముఖత వ్యక్తం చేయడం లేదు. బహిరంగ మార్కెట్లో రేషన్ బియ్యానికి మరింత డిమాండ్ పెరగడంతో ఆదాయ వనరుగా మార్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇప్పటికే బహిరంగ మార్కెట్లో కిలో బియ్యం రూ.60కి పైగా ఉండగా శివారుకాలనీల్లో ఎక్కువ మంది రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. సాధారణంగా ఒక డీలర్ పరిధిలో 500 కార్డులు ఉంటే అందులో వందమంది కార్డుదారులు మాత్రమే ప్రతినెలా తీసుకుంటుంటారు. మిగిలిన కొద్దిమంది ఐదుకిలోలు తీసుకుంటారు. మిగిలిన బియ్యాన్ని ఆ రేషన్ షాపుల వద్దనే వదిలేస్తారు. అయితే ఈ సారి ఆ బియ్యాన్ని అడిగిన వారికి కూడా ఇచ్చేందుకు వెనుకాడుతున్నారు. గతంలో రేషన్ బియ్యాన్ని బహిరంగమార్కెట్లో రూ.16 నుంచి రూ.17 ఉండగా ప్రస్తుతం కిలో రూ.20లకు కొనుగోలు చేస్తున్నారు. ఒక్కొక్క కిలోకు రూ.10 చొప్పున ఆదాయం వస్తుండటంతో డీలర్లు బియ్యాన్ని కార్డుదారులకు ఇవ్వడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని బియ్యం పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కార్డుదారులు కోరుతున్నారు.

చీమకుర్తిలో మద్యం దుకాణాలకు భారీ స్పందన

- 16షాపులకు 349 దరఖాస్తులు
- రూ.6.98కోట్ల ఆదాయం

చీమకుర్తి, అక్టోబరు 11: చీమకుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నూతన మద్యం దుకాణాల ఏర్పాటుకు విడుదల చేసిన నోటిఫికేషన్‌కు భారీగా స్పందన లభించింది. దరఖాస్తుకు శుక్రవారం చివరిరోజు గడువు ముగియగా మొత్తం 16షాపులకు భారీస్థాయిలో 349 దరఖాస్తులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో రూపంలో అందాయి. కేవలం దరఖాస్తు ఫీజు రూపంలోనే చీమకుర్తి సర్కిల్ నుంచి రూ.6.98కోట్లు ప్రభుత్వానికి సమకూరాయి. సర్కిల్ పరిధిలోని చీమకుర్తి మున్సిపాలిటీ, మండలంలో 9 దుకాణాలకు 217, మద్దిపాడులో 3 దుకాణాలకు 77, సంతనూతలపాడులో 4 దుకాణాలకు 55 దరఖాస్తులు అందాయి. ఈనెల 14వ తేదీన లాటరీ తీసి దుకాణాలు కేటాయిస్తారు.



దరఖాస్తులను అందజేస్తున్న ఔత్సాహికులు

5 షాపులకు 80

నాగులుప్పలపాడు: మండల పరిధిలోని 5 మద్యం దుకాణాలకు 80 దరఖాస్తులు దాఖలయినట్లు ఒంగోలు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. నూతన మద్యం పాలసీ విధానం ద్వారా మండలంలోని 5 షాపులను ఒక యూనిట్‌గా తీసుకొని గజిట్ నెంబరు 26 నుంచి 30 వరకు ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించారు. 26 గజిట్ షాపునకు 15, 26కి 17, 28కి 17, 29కి 14, 30 షాపునకు 17 దరఖాస్తులు వచ్చాయి.

ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

సంతనూతలపాడు, అక్టోబరు 11: సంతనూతలపాడులోని త్రిపురాంతకస్వామి ఆలయం, శ్రీ అంకాళమ్మతల్లి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం త్రిపురాంతకస్వామి ఆలయంలో అమ్మవారు భక్తులకు మహిషాసురమర్ధిని అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ ఉత్సవాలు ఈనెల12తో ముగుస్తాయి. కాగా గురువారం రాత్రి అంకమ్మతల్లి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఈవో నారాయణరెడ్డి, ప్రతినిధులు నలగట్ల శ్రీను, బాపట్ల శివక్రిష్ణ పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: దసరా ఉత్సవాలు మండలంలో ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం అమ్మనబ్రోలు చెన్నమల్లేశ్వరస్వామి ఆలయంలో, ఉప్పుగుండూరులోని అయ్యప్పస్వామి ఆలయం వద్ద, యూనియన్ బ్యాంక్ వద్ద మహిషాసుర మర్ధిని అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు.



త్రిపురాంతకస్వామి ఆలయం



శ్రీఅంకాళమ్మతల్లికి భక్తుల పూజలు



ఉప్పుగుండూరులో..

ప్రజాప్రతినిధుల విజయదశమి శుభాకాంక్షలు

ఒంగోలు (కార్పొరేషన్), అక్టోబరు 11 : జిల్లా, ఒంగోలు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ శుక్రవారం ఓ ప్రకటనలో విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి విజయం సాధించడమే దసరా ప్రధాన సందేశమని తెలిపారు. ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని కోరారు.

ఎంపీ మాగుంట : ఒంగోలు(కలెక్టరేట్): ఒంగోలు లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాతను పూజించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన ఆకాంక్షించారు.

బూచేపల్లి.. వైసీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖఃసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

మాజీ మంత్రి శిద్దా : ప్రజలకు మాజీమంత్రి శిద్దా రాఘవరావు దసరా శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ జగన్మాతాశీస్సులు ఉండాలని, ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎస్పీ దసరా శుభాకాంక్షలు

ఒంగోలు(క్రైం): విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎస్పీ దామోదర్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ప్రశాంతంగా ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు.

జిల్లాలో 18.4 మి.మీ వర్షపాతం

ఒంగోలు(కలెక్టరేట్), అక్టోబరు 11: జిల్లాలోని పలు మండలాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. శుక్రవారం ఉదయానికి గడిచిన 24గంటల్లో 18.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. అత్యధికంగా ఒంగోలులో 45.2 మి.మీ నమోదు కాగా అత్యల్పంగా కంభం మండలంలో 2.4 మి.మీ కురిసింది. ఇక పుల్లలచెరువు మండలంలో 41.8, నాగులుప్పలపాడు 40.4, తాళ్ళూరు 38.2, మర్రిపూడి 37.2, టంగుటూరు 36.4, దొనకొండ 31.0, కనిగిరి 30.6, యర్రగొండపాలెం 28.0, సంతనూతలపాడు 26.6, త్రిపురాంతకం 25.2, మార్కాపురం 24.6, కొనకనమిట్ల 24.2, హనుమంతునిపాడు 24.0, చీమకుర్తి 22.4, ముండ్లమూరు 20.2, తర్లుబాడు 20.2, మద్దిపాడు 18.0, పెద్దారవీడు 16.8, సింగరాయకొండ 16.0, దోర్నాల 14.8, పొదిలి 14.6, కొత్తపట్నం 12.6, గిద్దలూరు 12.6, రాచర్ల 11.2 మి.మీ వర్షం కురిసింది.

విరాళాలు అందజేత

సంతనూతలపాడు/నాగులుప్పలపాడు, అక్టోబరు 11: విజయవాడ వరదబాధిల కోసం ఎస్ఎన్.పాడు మండలం నుంచి రూ.11లక్షలు, మద్దిపాడు మండలం నుంచి స్వీకరించిన రూ.15.80లక్షలను శుక్రవారం ఉండవల్లిలోని మంత్రి లోకేష్‌కు ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ అందజేశారు. అలాగే నాగులుప్పలపాడు టీడీపీ నాయకులు సేకరించిన రూ.17,19,514 విరాళాలను ఎమ్మెల్యే బీఎన్ మంత్రి లోకేష్‌కు అందించారు.

రూ.8.81లక్షల విరాళం అందజేత

ఒంగోలు(కార్పొరేషన్), అక్టోబరు 11 : విజయవాడ వరదబాధితులకు ఒంగోలులోని పలువురు అందజేసిన రూ.8,81,748ల విరాళం చెక్కును ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ శుక్రవారం మంత్రి నారా లోకేష్ అందజేశారు. రవీంద్రభారతి స్కూలు విద్యార్థులు సేకరించిన రూ.1.25లక్షలు, పోతినేని వెంకట్రావు రూ.25వేలు, అయ్యప్ప సేవా సంఘం రూ.1లక్ష, ఆర్ఎంపీ డాక్టర్లు అందించిన రూ.25,116, కమ్మగ్లోబల్ ఫెడరేషన్ రూ.1లక్ష, గురజాల హనుమంతరావు, రూ.1,25,116, జిల్లా డ్రగ్స్ డీలర్స్ అసోసియేషన్ రూ.2లక్షలు, మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు, రూ.1.7లక్షలు, జి.కోటేశ్వరరావు రూ.11,516లను ఎమ్మెల్యే దామచర్ల మంత్రి లోకేష్ అందజేశారు.



మంత్రి లోకేష్‌కు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

అందుబాటులో నిత్యావసర వస్తువుల ధరలు

- ఆర్డీవో లక్ష్మీప్రసన్న

కొత్తపట్నం(ఒంగోలు నగరం), అక్టోబరు11: నిత్యావసర వస్తువులను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆర్డీవో లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. శుక్రవారం కొత్తపట్నంలోని దీప్తి ప్రొవిజన్స్, హేమంత్ ప్రొవిజన్స్ దుకాణాలను ఆమె పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే వంటనూనెలను విక్రయాలు జరుగుతున్నాయా లేదా అని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో పామాయిల్ ధర కిలో రూ.125ఉండగా దానికి రూ.110కి విక్రయించాలన్నారు. ఇక సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.138 ఉండగా రూ.124లకు అమ్మాలని ఆదేశించారు. అదేవిధంగా టమోటా కిలో రూ.50, ఉల్లిపాయలు కిలో రూ.35లకు విక్రయించాలని చెప్పారు. దసరా పండగ సందర్భంగా నిత్యావసర సరుకులను ప్రజలకు సరసమైన ధరలకు అందిస్తున్నట్లు తెలిపారు. దుకాణాదారులు ఎక్కడైనా ఎక్కువ ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐ వరకుమార్, వీఆర్వోలు సురేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న ఆర్డీవో లక్ష్మీప్రసన్న

ఉత్సాహంగా టేబుల్ టెన్నిస్ పోటీలు



పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

ఒంగోలు(కార్పొరేషన్), అక్టోబరు 11: ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ టోర్నమెంట్ పోటీలను ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ శుక్రవారం ప్రారంభించారు. స్థానిక మినీ స్టేడియంలో ఏడీటీటీఏ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీలను ప్రారంభించిన దామచర్ల మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు గెలుపు, ఓటమిలను సమానంగా స్వీకరించాలన్నారు. రాష్ట్రస్థాయి పోటీలు నగరంలో నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. ఈ పోటీలకు సుమారు 360మంది క్రీడాకారులు హాజరయ్యారు. కార్యక్రమంలో కోచ్‌లు పాల్గొన్నారు.



పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

ఒంగోలు నగరం, అక్టోబరు 11: రాష్ట్రంలో డీఎస్సీ ద్వారా త్వరలో జరగనున్న ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సాంఘీక సంక్షేమశాఖ డీడీ లక్ష్మానాయక్ శుక్రవారం తెలిపారు. శనివారం నుంచి ఈనెల 21వ తేదీవరకు జ్ఞానభూమి వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులకు మూడు నెలలు శిక్షణ, భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. ఎస్జీటీలకు ఇంటర్‌తో పాటు డైట్‌సెట్, టెట్, అలాగే స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు డిగ్రీ, బీఈడీ, టెట్ కలిగి ఉండాలని సూచించారు.

కానిస్టేబుల్‌కు ఎస్పీ పరామర్శ

ఒంగోలు(క్రైం), అక్టోబరు 11: విధి నిర్వహణలో గాయపడి ఒంగోలు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ బి.రవికుమార్‌ను శుక్రవారం ఎస్పీ ఏఆర్.దామోదర్ పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడారు. కానిస్టేబుల్ కుటుంబానికి పోలీస్‌శాఖ అండగా ఉంటుందని, ఆరోగ్యం మెరుగుపడేవరకు పోలీసు అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. పెదచెరువుపల్లిలో పనిచేస్తున్న కానిస్టేబుల్ బి.రవికుమార్ కనిగిరిలో ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తూ గాయపడడంతో అక్కడ పోలీసులు ఆసుపత్రిలో చేర్చారు. మెరుగైన వైద్యం కోసం ఒంగోలు కిమ్స్‌కు తరలించగా ఈ విషయం తెలుసుకున్న ఎస్పీ దామోదర్ ఆయనను పరామర్శించి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.

కన్నతండ్రి కర్కశం

ఆడపిల్ల అని అనారోగ్యంతో ఉన్నా పట్టించుకోని వైనం

చికిత్స అందక రెండు నెలలకే మృతి చెందిన పసికందు

ఆలస్యంగా వెలుగులోకి..

సింగరాయకొండ, అక్టోబరు 11 : కన్న తండ్రే రక్తం పంచుకొని పుట్టిన పసికందు పట్ల కర్కశంగా వ్యవహరించాడు. ఆడపిల్ల అన్న కారణంతో అనారోగ్యానికి గురైనా పట్టించుకోలేదు. చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నా కనికరం చూపలేదు. బిడ్డకు వైద్యం చేయించాలని తల్లి వేడుకున్నా వినిపించుకోలేదు. దీంతో రెండు నెలల చిన్నారి నరకయాతన పడి ప్రాణం విడిచింది. సింగరాయకొండలో 15 రోజుల క్రితం చోటుచేసుకున్న ఈ అమానవీయ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.. సింగరాయకొండ పంచాయతీ పరిధిలోని డ్రైవర్‌పేట రెండో వీధిలో నివాసం ఉండే షేక్ సందానీబాషాకు పాకల గ్రామానికి చెందిన షేక్ రషీదాకు రెండేళ్ల క్రితం వివాహమైంది. ఏడాది తరువాత వారికి ఒక పాప జన్మించింది. ఆడపిల్ల పుట్టిందని అప్పటి నుంచి భార్తతోపాటు అత్తమామలు రషీదాను వేధించడం ప్రారంభించారు. ఈతరుణంలో మరుసటి ఏడాదికి రషీదా మరలా గర్భం దాల్చింది. మళ్లీ ఆడబిడ్డ జన్మిస్తుందన్న అనుమానంతో రషీదా భర్త సందానీ, అత్తమామలు ఆమెను నిత్యం వేధించారు. సక్రమంగా వైద్యం కూడా అందించలేదు. దీంతో ఈ ఏడాది జూలై 31వ తేదీన 7నెలలకే ఒంగోలులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో ఆడబిడ్డకు రషీదా జన్మనిచ్చింది. డాక్టర్ వైద్య పరీక్షలు నిర్వహించి బిడ్డ గుండెకు రంధ్రాలు ఉన్నాయని, మెరుగైన చికిత్స అందిస్తేనే బతుకుందని చెప్పారు. ఈ విషయాన్ని తెలుసుకొని కూడా రషీదా భర్త, అత్తమామలు నిర్లక్ష్యంగా వ్యహరించారు. ఆతరువాత రషీదా తన తల్లిదండ్రుల సహకారంలో పాపను చెన్నైలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించుకొని సింగరాయకొండకు వచ్చింది. ఆతరువాత కూడా భర్త, అత్తమామలు సహకరించపోయినా పలుమార్లు పాపను ఆసుపత్రులు చుట్టూ తిప్పింది. గత నెల 24వతేదీన ఒంగోలు రిమ్స్‌కు తీసుకెళ్లగా రషీదాతోపాటు పాపను సందానీ బలవంతంగా ఇంటికి తీసుకొచ్చాడు. అప్పటి నుంచి పాపకు శ్వాస తీసుకోవడం ఇబ్బందిగామారి యాతన అనుభవిస్తున్నా ఆసుపత్రికి తీసుకెళ్లలేదు. దీంతో ఆ పాప గత నెల 26 తేదీ రాత్రి 11.30 గంటలకు తుది శ్వాస విడిచింది. 27 తేదీ పాకల రోడ్డులోని శ్మశాన వాటికలో పాప మృతదేహాన్ని పుడ్చిపెట్టారు. తన బిడ్డ మరణానికి భర్త, అత్తమామలే కారణమని ఈ నెల 3వ తేదీన రషీదా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే సీఐ హజరత్తయ్య స్పందించి కేసు నమోదు చేశారు. ఈనెల 5వ తేదీన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఇప్పుడు ఆ విషయం వెలుగులోకి వచ్చింది.

14 మద్యం దుకాణాలకు 385 దరఖాస్తులు

జిల్లాలోనే ప్రథమ స్థానంలో సింగరాయకొండ సర్కిల్

సింగరాయకొండ, అక్టోబరు 11 : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సింగరాయకొండ సర్కిల్ పరిధిలోని 14 మద్యం దుకాణాలకు 385 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో షాపునకు సగటున 27.50 మంది దరఖాస్తు చేసుకున్నారు. దీంతో జిల్లాలో ప్రథమ స్థానంలో సింగరాయకొండ ఎక్సైజ్ స్టేషన్ నిలిచింది. దరఖాస్తుల ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.7.7 కోట్ల ఆదాయం సమకూరినట్లు ఎక్సైజ్ సీఐ మేడికొండ శివకుమారి తెలిపారు. సర్కిల్ పరిధిలోని సింగరాయకొండ మండలంలో 6 మద్యం దుకాణాలకు 100, కొండపిలో 3 షాపులకు 128, జరుగుమల్లిలో 3 దుకాణాలకు 82, పొన్నలూరు మండలంలో 2 షాపులకు 75 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె వివరించారు.



దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎక్సైజ్ సీఐ శివకుమారి

కిలో పొగాకు సగటు ధర రూ.270

కొండపి, అక్టోబరు 11 : కొండపి వేలం కేంద్రంలో పొగాకు, చూర, ముక్క, పండుగుల్ల కొనుగోళ్ల శుక్రవారంతో ముగిశాయి. ఈ సీజన్‌లో కిలోకు సరాసరి ధర రూ.270 లభించినట్లు వేలం కేంద్రం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు. మొత్తం 17.29 మిలియన్ కిలోల పొగాకును రూ.457కోట్లకు 50 కంపెనీలు కొనుగోలు చేశాయన్నారు. మొత్తం 154 రోజులు వేలం కొనసాగిందన్నారు. గడచిన సీజన్‌తో పోలిస్తే ఈ సీజన్‌లో రైతులకు కిలోకు రూ.52 అదనంగా సరాసరి ధర లభించిందని పేర్కొన్నారు. వేలం కేంద్రంలో రైతులు పండు గుల్ల, చూర, ముక్క 4,962 బేళ్ల విక్రయించగా కిలోకి గరిష్ఠ ధర రూ.199 లభించింది. కనిష్ఠ ధర రూ.30 దక్కింది.



కొనుగోళ్లు ముగిశాయంటున్న అధికారులు, బయ్యర్లు



వంటనూనె అందజేస్తున్న వీఆర్వోలు, నాయకులు

తక్కువ ధరకే వంట నూనెలు

కొండపి, అక్టోబరు 11 : పండుగ వేళ కొండెక్కిన వంట నూనె ధరల నుంచి ప్రజలకు ఊరట కలిగించే చర్యలను కూటమి ప్రభుత్వం చేపట్టింది. అందులో భాగంగా కొన్నిప్రాంతాల్లోని కిరాణా షాపుల్లో కిలో నూనె రూ.110కి విక్రయిస్తోంది. స్థానిక కామేపల్లి రోడ్డులోని ఓ దుకాణంలో ఈ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. వీఆర్వో సుశీల, టీడీపీ నాయకులు నన్నూరి సుబ్బరామయ్య, కందిమళ్ల రమేష్, ఖాయిషా తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ పొదుపు పథకాలపై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న పోస్టల్ సిబ్బంది

కొండపి, అక్టోబరు 11 : పోస్టల్ శాఖ అమలు చేస్తున్న పొదుపు పథకాలను వివరిస్తూ సిబ్బంది కొండపిలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రైవేటు సంస్థల్లో పొదుపు చేసుకుని మోసపోవద్దని, ప్రభుత్వ సంస్థల్లో పొదుపు చేసుకోవాలని ఈ సందర్భంగా పోస్టల్‌శాఖ సౌత్ సబ్ డివిజనల్ అధికారి రవికుమార్‌రెడ్డి ప్రజలు సూచించారు. కార్యక్రమంలో కొండపి పోస్ట్‌మాస్టర్ అశోక్‌కుమార్‌రెడ్డి, జీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ఒంగోలు(విద్య), అక్టోబరు 11: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంట్రాక్టు అధ్యాపకుల రాష్ట్ర జేఏసీ నాయకులు శుక్రవారం విజయవాడలో మంత్రి లోకేష్‌కు వినతిపత్రం సమర్పించారు. మొన్నటిఎన్నికల కోడ్ దృష్ట్యా ఆగిపోయిన కాంట్రాక్టు అధ్యాపకుల రెగ్యులరైజేషన్‌ను వెంటనే చేపట్టాలని, వారి సర్వీసులను క్రమబద్ధీకరించాలని, ప్రతిపాదించిన 250 ఒకేషనల్ జూనియర్ లెక్చరర్ల ఉద్యోగోన్నతుల విషయంలో కాంట్రాక్టు అధ్యాపకులకు అన్యాయం జరగకుండా చూడడాలని కోరారు. సర్వీసును 62 ఏళ్లకు కొనసాగించాలని, కాంట్రాక్టు అధ్యాపకులకు 2018లో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం సంవత్సరంలో 12 నెలల వేతనాలు చెల్లించాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర చైర్మన్ కుమ్మరకుంట సురేష్, కో చైర్మన్ కల్లూరి శ్రీనివాస్, పి.ప్రభుదాస్, బి.వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన వెలుగు వీవోఏలు

సంతనూతలపాడు, అక్టోబరు 11: ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్‌ను శుక్రవారం ఒంగోలులోని ఆయన నివాసంలో మండలంలోని వెలుగు వీవోఏలు, టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు నార్నే మాధవిలత, ఆరికట్ల సుమతి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకేలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రుణాలతో డ్వాక్రా మహిళల అభివృద్ధి చెందాలన్నారు.


18 న
విడుదల
విజయదశమి శుభాకాంక్షలతో
A PRAVEEN JETTI Film
కల్లకాంపౌండ్
-1995-
STORY, SCREENPLAY, DIRECTION
PRAVEEN JETTI
Smt HARIKA JETTI, BURRA MALLESH GOUD (BOTTU) , Smt PITLA VIJAYA LAKSHMI
DOP ARE SANDEEP MUSIC SAI SRINIVAS EDITING PANDU
DANCE KARIA NANDA, MAHESH FIGHTS VIOLENT VELU
SUCHIN CINEMAS LLP


A FILM BY
KALYAN CHAKRAVARTHY
దసరా శుభాకాంక్షలు
FROM TEAM REWIND
IN THEATERS
OCTOBER
18
రివైండ్
SCREENPLAY, DIALOGUES, PRODUCER & DIRECTOR KALYAN CHAKRAVARTHY
MUSIC ASHIRVAD DOP SHIVARAM CHARAN ACTION DIRECTOR NATRAJ CHOREOGRAPHY RAJ KRISHNA STORY BHARAT CHOUDARY
LYRICS RAVI VARMA AKULA EDITOR THUSHARA PALA SFX ETHIRAJ FINAL MIX RAMA NAIDU STUDIOS DI RAJU REDDY PRO MADHU


DARK
HISTORY LEADS TO
DEADLY
MYSTERY
OCT 18TH RELEASING IN
THEATERS
దసరా
శుభాకాంక్షలు
ఈక్షణం
THE OBSERVER IS OBSERVED


SUBISHI ENTERTAINMENTS
ASIAN SURESH ENTERTAINMENT LLP
దసరా
శుభాకాంక్షలు
లగ్గం
THE CRAZIEST WEDDING EVER
WRITTEN & DIRECTED BY
RAMESH CHEPPALA
PRODUCED BY
VENUGOPAL REDDY
WORLDWIDE RELEASE
OCTOBER
25
IN THEATERS
MN BAL REDDY
MANISHARMA
CHARAN ARJUN
BONTHALA NAGESWARA REDDY
KRISHNA ARTS
G. KRISHNNA
SRIDHAR
AJAY SIVA SANKAR
VIVAREDDY POSTERS
ADITYA MUSIC


SMT. CHINTA VARALAXMI PRESENTS
K.A. PRODUCTIONS
దసరా
శుభాకాంక్షలు
SCAN THE QR CODE
TO WATCH TEASER
KIRAN ABBAVARAM
క క క


SVM
SRI VEDAKSHARA MOVIES
విజయ దశమి శుభాకాంక్షలు
RANGAPURAM RAGHAVENDRA
MURALI KRISHNA CHINTALAPATI
PRESENTS
COMING SOON
శ్రీ శ్రీ శ్రీ
రాజావారు
WRITTEN & DIRECTED BY VEGESNA SATISH
PRODUCED BY CHINTHAPALLI RAMARAO


దసరా
శుభాకాంక్షలు
హంతకుడు
THE DESTROYER
RAJ BALLURI
DR. LAKSHMANA RAO DIKKALA, DR. PRAVEEN REDDY


GUNA HANDMADE FILMS
SMT. RAGINI GUNA PRESENTS
EARLY 2025
euphoria
A GUNASEKHAR FILM
SCAN FOR
GLIMPSE
దసరా
శుభాకాంక్షలు
PRODUCED BY NEELIMA GUNA
KAALA BHAIRAVA PRAVEEN K POTHAN


people MEDIA FACTORY
CHITRALAYAM
DONEPUDI CHAKRAPANI
PRESENTS
మన కుటుంబం మొత్తం 'విశ్వం'
చిత్రం చూస్తూ కడుపుబ్బా నవ్వుతూ సంతోషంగా
"దసరా" పండగ చేసుకుందాం
ALL INDIA RELEASE BY
SRI TIRUMALA TIRUPATI VENKATESWARA FILMS
MACHO STAR GOPICHAND IN
విశ్వం
A SREENU VAITLA FILM
T G VISHWA PRASAD VENU DONEPUDI
VIVEK KUCHIBHOTLA KONDAL JINNA KRITHI PRASAD K.V. GUHAN
CHAITAN BHARADWAJ GOPI MOHAN BHANU - NANDU PRAVEEN VARMA AMAR REDDY KUDUMULA KIRAN KUMAR MANNE
RAVI VERMA KOLLI SUJITH KUMAR ADITYA CHEMBOLU KONGARAPI RAMBABU VAMSI SHEKAR
TIPS TELUGU


ఆంధ్రజ్యోతికి
శుభాకాంక్షలు
22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
పత్రిక ప్రపంచంలోనే నూతన ఒరవడి సృష్టిస్తూ...
పాఠకుల మన్ననలు పొందుతూ...
22వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
ఆంధ్రుల అభిమాన పత్రిక ఆంధ్రజ్యోతికి
22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
మండల ప్రజానీకానికి
దసరా, దీపావళి శుభాకాంక్షలు
డాక్టర్ కోటపాటి కార్తిక్
M.B.B.S, MD.,
షుగర్, గుండె, కిడ్నీ, లివర్,
శ్వాసకోశ నిపుణులు
డాక్టర్ ఎం.ప్రవీణ
M.B.B.S, D.Ch.,
చిన్న పిల్లల వైద్య నిపుణులు
డాక్టర్ కోటపాటి శ్రీనివాసులు ప్రజావైద్యశాల
నెల్లూరురోడ్, పామూరు


ఆంధ్రజ్యోతికి శుభాకాంక్షలు
శ్రీ కె.నాగేశ్వరరావు గారు, I.P.S
అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, ప్రకాశం జిల్లా
శ్రీ ఎ.ఆర్.దామోదర్ గారు I.P.S
సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్,
ప్రకాశం జిల్లా
శ్రీ ఎం.భీమానాయక్ గారు
సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పామూరు సర్కిల్
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకొని, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ...
22వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ఆంధ్రజ్యోతి దినపత్రిక యాజమాన్యానికి,
పాత్రికేయులకు, సిబ్బందికి శుభాకాంక్షలు.
ప్రజానీకానికి దసరా, దీపావళి శుభాకాంక్షలు
టి.కిషోర్‌బాబు
SI
పామూరు
ఆర్.సుమన్
SI
సీ.యస్.పురం
కె.మధుసూదన్‌రావు
SI
వెలిగండ్ల


ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాచైతన్యానికి ప్రతీక అక్షరం.. అక్షరమే ఆంధ్రజ్యోతి ఆయుధం...
జనహితమే అభిమతంగా అక్షర సత్యాలను సంధిస్తూ... నీతి నిజాయితీలే ఊపిరిగా ముందుకు సాగుతూ
నిరంతరం పాఠకుల అభిమానాన్ని చూరగొంటున్న ఆంధ్రజ్యోతి 21 వసంతాలు పూర్తిచేసుకొని
22వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి శుభాకాంక్షలు...
దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ దంపతులకు
విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ...
22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
డా॥ లలిత్ సాగర్ గారు
డా॥ గొట్టిపాటి లక్ష్మీ గారు
టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి
కూరపాటి శ్రీనివాసరావు
మండల టీడీపీ అధ్యక్షులు
శంకరాపురం, ముండ్లమూరు(మం)
కొక్కెర నాగరాజు
మాజీ జడ్పీటీసీ సభ్యులు
కొక్కెరకొండాయపాలెం
ముండ్లమూరు(మం)
మేదరమెట్ల వెంకటరావు
మాజీ సర్పంచ్,
ముండ్లమూరు
మట్టా సుబ్బారెడ్డి
మండల టీడీపీ
మాజీ అధ్యక్షులు
మారెళ్ల
కూరపాటి నారాయణస్వామి
సర్పంచ్, శంకరాపురం
ముండ్లమూరు(మం)
గజ్జెల సుబ్బారెడ్డి
సర్పంచ్, వేముల
ముండ్లమూరు(మం)
సుంకర రాఘవరెడ్డి
మాజీ ఎంపీటీసీ సభ్యులు
మారెళ్ళ
ఇందూరి పిచ్చిరెడ్డి
టీడీపీ యువ నాయకులు
మాజీ సర్పంచ్,
పసుపుగల్లు
నాగండ్ల వెంకటరమణ
మండల తెలుగు యువత
మాజీ అధ్యక్షులు, ఈదర
ముండ్లమూరు(మం)
పాలపర్తి సుబ్బారావు
ఎంపీటీసీ సభ్యులు
మారెళ్ల,
ముండ్లమూరు(మం)
దేవినేని కోటేశ్వరరావు
టీడీపీ యువనాయకులు
ఉమామహేశ్వర అగ్రహారం,
ముండ్లమూరు(మం)
కంచుమాటి శ్రీనివాసరావు
మాజీ ఉప సర్పంచ్,
టీడీపీ యువనాయకులు
వేములబండ
అబ్బూరి గోవిందయ్య
టీడీపీ నాయకులు
భీమవరం, ముండ్లమూరు(మం)
తాళ్ల ఇంద్రసేనారెడ్డి
టీడీపీ యువనాయకులు
శ్రీనివాసనగర్, కెల్లంపల్లి పంచాయతీ
ముండ్లమూరు(మం)
కట్టా చిన్న వెంకంబొట్లు
టీడీపీ నాయకులు,
ఉప సర్పంచ్, బసవాపురం
నిడమానూరి శ్రీనివాసరావు
మాజీ సర్పంచ్, కెల్లంపల్లి
ముండ్లమూరు(మం)
జల్లెలమూడి చౌదరి
మాజీ సర్పంచ్, పెద్దఉల్లగల్లు
ముండ్లమూరు(మం)
చొప్పరపు నాగేశ్వరరావు
మాజీ సర్పంచ్,తమ్మలూరు
నాయుడుపాలెం పంచాయతీ
పుల్లంశెట్టి సరేష్
టీడీపీ నాయకులు
నూజెండ్లపల్లి,
ముండ్లమూరు(మం)
షిమ్మిలి రాజేంద్రప్రసాదు
టీడీపీ నాయకులు
వేములబండ,
ముండ్లమూరు(మం)
కాపా అంజిరెడ్డి
టీడీపీ యువనాయకులు
తమ్మలూరు,
ముండ్లమూరు(మం)
కిలారి రామాంజనేయులు
టీడీపీ నాయకులు,
నూజెండ్లపల్లి,
ముండ్లమూరు(మం)
చిట్టిబోయిన బాలయ్య
టీడీపీ నాయకులు
తమ్మలూరు,
నాయుడుపాలెం పంచాయతీ
మందలపు తిరుపతిరావు
టీడీపీ యువనాయకులు
శంకరాపురం
ముండ్లమూరు(మం)
ఏరేసి వెంకటేశ్వరరెడ్డి
టీడీపీ సీనియర్ నాయకులు
పులిపాడు
ముండ్లమూరు(మం)
వరగాని పోలు
మాజీ జడ్పీటీసీ సభ్యులు
టీడీపీ సీనియర్ నాయకులు
పసుపుగల్లు,
ముండ్లమూరు(మం)
బేతపూడి రామారావు
టీడీపీ యువ నాయకులు
ముండ్లమూరు
జంపాని శ్రీనివాసరావు
మాజీ ఎంపీటీసీ సభ్యులు
మక్కెనవారిపాలెం,
ముండ్లమూరు(మం)
చావా బ్రహ్మయ్య
మాజీ సర్పంచ్
మక్కెనవారిపాలెం,
జమ్మలమడక పంచాయతీ
కొర్రపాటి బుచ్చిబాబు
ఒంగోలు పార్లమెంట్ అధికార
ప్రతినిధి, పోలవరం,
ముండ్లమూరు(మం)
కుంటా నాగేశ్వరరావు
టీడీపీ నాయకులు, కెల్లంపల్లి
ముండ్లమూరు(మం)

ఆంధ్రజ్యోతికి శుభాకాంక్షలు

22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు





శ్రీ వేమూరి రాధాకృష్ణ గారు
మేనేజింగ్ డైరెక్టర్, ABN ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టర్
శ్రీ వేమూరి రాధాకృష్ణ గారి సారథ్యంలో
ఒంగోలు ఆంధ్రజ్యోతి యూనిట్ బ్రాంచి మేనేజర్ /
బ్యూరో ఇన్‌చార్జి శ్రీ ఐ.వి.సుబ్బారావు గారి
నాయకత్వంలో ఆంధ్రజ్యోతి దినపత్రిక వినూత్న కథనాలతో
అన్ని రంగాల్లో అవినీతి, అక్రమాలను వెలికితీస్తూ...
మీడియా రంగంలో తనదైన ముద్రను ఏర్పరచుకుని
పాఠకుల హృదయాలను సొంతం చేసుకుంటూ...
నేటి మేటి దినపత్రికగా దూసుకుపోతూ...
22వ వసంతంలోకి అడుగిడుతున్న
ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి,
ప్రకాశం జిల్లా ఎడిషన్ ఇన్‌చార్జి, జిల్లా స్టాఫర్,
మరియు సబ్ ఎడిటర్‌లకు, జర్నలిస్టులకు, సిబ్బందికి
ఇవే మా హృదయపూర్వక వార్షికోత్సవ మరియు
దసరా శుభాకాంక్షలు

శ్రీ ఐ.వి.సుబ్బారావు గారు
బ్యూరో ఇన్‌చార్జి / బ్రాంచి మేనేజర్
ABN ఆంధ్రజ్యోతి, ప్రకాశం జిల్లా
APUWJ రాష్ట్ర అధ్యక్షులు

కనిగిరి ఆంధ్రజ్యోతి పాఠకాభిమానులు





శోభాయమానంగా శరన్నవరాత్రులు

మార్కాపురం వన్‌టౌన్, అక్టోబరు 11: శరన్నవరాత్రుల్లో భాగంగా స్థానిక లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో రాజ్యలక్ష్మీ అమ్మవారు విజయలక్ష్మీ అలంకారంలో, శివాలయంలో జగదాంబ సిద్ధిదాయినిగా, వాసవి కాన్యకా పరమేశ్వరి ఆలయంలో గజలక్ష్మీగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారిశాలలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

త్రిపురాంతకం : దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా బాలాత్రిపురసుందరీ దేవి అమ్మవారు శుక్రవారం శ్రీసిద్దిదాయినిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి అశ్వవాహనంపై ఆలయ ఉత్సవం నిర్వహించారు. శనివారం అమ్మవారు శ్రీరాజరాజేశ్వరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

గిద్దలూరు : శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు కామాక్షిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ ప్రాంతాలకు చెందిన ఆర్యవైశ్య కుటుంబీకులకు సామూహిక పూజలు నిర్వహించారు.

త్రిపురాంతకం : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీబాలా త్రిపురసుందరీదేవి అమ్మవారి ఆలయంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గిద్దలూరు టౌన్ : నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సతీమణి పుష్పలీలలు విశేషంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

కంభం : శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారు శ్రీమహంకాళిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

బేస్తవారపేట : బేస్తవారపేట శ్రీవాసవీ కన్యాకపరమేశ్వరీదేవి అమ్మవారు శుక్రవారం శ్రీ మహిషాసుర మర్ధిని అలంకారణంలో భక్తులకు దర్శనమిచ్చారు.

వరద బాధితులకు లక్ష విరాళం

గిద్దలూరు టౌన్, అక్టోబరు 10 : విజయవాడ వరద బాధితుల సహాయార్థం పట్టణంలోని వేణుగోపాల స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు లక్ష రూపాయల విరాళం చెక్కును స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డికి అందజేశారు. దేవస్థాన కమిటీ ప్రతినిధులను ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో దాతలు బైలడుగు బాలయ్య, జడ్పీటీసీ సభ్యుడు బుడత మధుసూదన్, నంద్యాల శ్రీనివాసులు, చల్లా రమేష్, మొరస బాలగురువయ్య, యాలగాని వెంకటేశ్వర్లు, దారం గురువయ్య, బోనేని వేణుగోపాల్, రవికాంత్, గంగయ్య, రాజానరసింహ, తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ఎదుట ఆందోళన

మార్కాపురం, అక్టోబరు 11: తమ కుటుంబ సభ్యులను అక్రమంగా అరెస్ట్ చేశారంటూ దోర్నాల, ఎర్రగొండపాలెం మండలాలకు చెందిన పలువురు శుక్రవారం సాయంత్రం కోర్టు వద్ద ఆందోళనకు దిగారు. అలుగు (పంగోలిన్) అక్రమంగా అమ్మకాలు చేపట్టి రవాణా చేస్తున్నారంటూ రెండు మండలాల పరిధిలోని 12మందిపై అటవీశాఖ అధికారులు కేసు నమోదు చేశారు. మూడు రోజుల క్రితం దోర్నాల మండలానికి చెందిన ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. ఇదే కేసులో మరో 9 మందిని అరెస్ట్ చేసి శుక్రవారం కోర్టులో హాజరుపర్చారు. కానీ తమవారికి ఆ కేసుతో సంబంధంలేదని విచారణ పేరుతో పిలిచి అక్రమంగా అరెస్ట్ చేశారని 50 మంది ఆందోళనకు దిగారు. పోలీసులు వారిని పంపించేశారు.

గుంటూరు	నాజ్‌థియేటర్	సత్తెనపల్లి	శ్రీలక్ష్మీ
గుంటూరు	హరిహరమహల్	వినుకొండ	కీర్తి డీలక్స్
గుంటూరు	సినీప్రైమ్	అద్దంకి	VNS థియేటర్
గుంటూరు	బాలీవుడ్	టంగుటూరు	వెంకటేశ్వర థియేటర్
గుంటూరు	వి. ప్లాటినో	చీమకుర్తి	కెౘకె సినిమాస్
గుంటూరు	పోనిక్స్‌మాల్ (మైత్రీ)		
గుంటూరు	ది సినిమాస్		
గుంటూరు	జె.ఎల్.ఇ. సినిమాస్		
ఒంగోలు	గోరంట్ల సినిమాస్		
ఒంగోలు	రవి ప్రియమాల్		
తెనాలి	సంగమేశ్వర		
నరసరావుపేట	లక్ష్మీ నరసింహడీలక్స్		
చిలకలూరిపేట	విజయభాస్కర్		
చీరాల	సురేష్‌మహల్		
బాపట్ల	విజయకృష్ణ థియేటర్		
పిడుగురాళ్ళ	గంగామహల్		
పొన్నూరు	శ్రీలక్ష్మీ థియేటర్		
రేపల్లె	రాజ్యలక్ష్మీ థియేటర్		
మాచర్ల	వెంకటేశ్వర థియేటర్		
మంగళగిరి	వెంకటేశ్వర థియేటర్		
ఉండవల్లి	రామకృష్ణ		



ఆంధ్రజ్యోతి ప్రతిరోజూ క్లాసిఫైడ్స్ — ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం

ప్లాట్లు అమ్మబడును

■ ఒంగోలు కార్పోరేషన్ లిమిట్స్‌లో అన్ని వసతులతో ఓపెన్ ప్లాట్స్ మరియు DTCP అప్రూవడ్ ప్లాట్లు కలవు. KR డెవలపర్స్. సెల్ : 8499816663.

AJO-200074

జ్యోతిష్యాలయం

■ ఆదిశక్తి రేణుక యల్లమ్మ తల్లి జ్యోతిష్యము చెప్పబడును. ప్రేమ, పెళ్ళి, సంతానం, ఆరోగ్యం, కుటుంబ సమస్యలు, ఏ సమస్యకైన పరిష్కారం చెప్పబడును. సంప్ర॥ G.కృష్ణంరాజు, R.T.C.బస్టాండు దగ్గర, ఒంగోలు, సెల్: 9640409458

AJO-200161

EDUCATION

■ Spot Admissions: BA Rs.5000, BCom 6000, BSc CSc/Elec 7000, MCom / MA English just Rs. 12,000, PLNM Degree College, Opp. ANU, Cont : 9177408565

AJG-203193

WANTED

■ ఒంగోలులోని ప్రముఖ విద్యాసంస్థనందు పనిచేయుటకు ఫిజిక్స్, కెమిస్ట్రీ,మ్యాథ్స్, బోటని, జువాలజీ, ఇంగ్లీషు, Sanskrit JLs కావలెను. ఉచిత వసతితోపాటు ఆకర్షణీయమైన జీతం సంప్ర॥ 8500301111, 8712164111

AJO-323

రియల్ ఎస్టేట్

■ అమరావతి రోడ్డు తాడికొండ, అడ్డరోడ్డు దగ్గర పొన్నెకల్లు ఊరి ప్రక్కనే 40 Acra CRDA ప్లాట్స్. సంప్రదించండి: Ravi. Cont: 9059440723.

AJG-203195

ప్లాట్లు అమ్మబడును

■ నెల్లూరు జిల్లా కందుకూరుటౌన్‌లో గది 25,000/-, రెవెన్యూ కాలనీలో గది 73,000/-కు కలవు. కొత్త బైపాస్‌లో పొలం అమ్మబడును. సంప్ర॥ 97042 50705

AJO-200040

రియల్ ఎస్టేట్

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా, మరెక్కడైన అ॥కో॥ జనచైతన్య మా ప్రత్యేకత. సంప్ర॥ 73823 96677.

AJG-981

LEASE

■ Detergent Powder Manufacturing Plant is available for lease with fully equipped with auto pouch packing of 100 grams to 1 kg. capacity of the plant 20 mt /day. Basic raw materials available near by the location. Cont.: 8712298444

AJV-204567

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

రైలు పట్టాలపై మృతదేహం కలకలం

తర్లుపాడు, అక్టోబరు 11: రైలు ఢీకొని వృద్ధుడు (70) మృతిచెందిన ఘటన తర్లుపాడు రైల్వేస్టేషన్ సమీపంలో శుక్రవారం చోటుచేసుకొంది. గుంటూరు నుంచి గుంతకల్లు వెళ్తున్న గూడ్స్ రైలు ఢీకొనడంతో వృద్ధుడు మృతి చెందినట్లు రైల్వే అధికారులు గుర్తించారు.

పొంగి పొర్లిన వాగులు

తర్లుపాడు, అక్టోబరు 11: మండలంలో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి పలు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. సీతానాగులవరం వద్ద వాగు రోడ్డుపై అడుగు ఎత్తున ప్రవహిస్తోంది. ఇటీవల సాగు చేసిన పొగాకు దెబ్బతినే అవకాశం ఉందని రైతన్నలు వాపోయారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

పొదిలి, అక్టోబరు 11 : రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో అనీల్‌కుమార్, శివదిలీప్ చైతన్య, పి.సునీల్‌లు గాయపడ్డారు.











రతన్ టాటా వారసుడిగా నోయల్ టాటా

టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎంపిక

- వెంటనే అమల్లోకి వచ్చిన నియామకం
- రతన్ టాటా సవతి సోదరుడే నోయల్
- నలభై ఏళ్లకుపైగా టాటా గ్రూప్‌తో అనుబంధం



ముంబై: టాటా గ్రూప్‌లో వారసత్వ పగ్గాల బదిలీ ప్రశాంతంగా జరుగుతోంది. టాటా ట్రస్ట్స్ కొత్త చైర్మన్‌గా రతన్ టాటా సవతి సోదరుడు నోయల్ టాటా (67) నియమితులయ్యారు. ముంబైలో శుక్రవారం జరిగిన టాటా ట్రస్ట్స్ ట్రస్టీల సమావేశం ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ ట్రస్టులకు టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్ ఈక్విటీలో 66 శాతం వాటా ఉంది. దాదాపు ఈ ట్రస్టులన్నిటిలో నోయల్ టాటా ఇప్పటికే ట్రస్టీగా ఉన్నారు. కొత్త చైర్మన్‌గా నోయల్ టాటా నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని టాటా ట్రస్ట్స్ ఒక ప్రకటనలో తెలిపింది. 'రతన్ టాటా, టాటా గ్రూప్ వ్యవస్థాపకుల వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ఎదురు చూస్తున్నా' అంటూ ఈ ప్రకటన వెలువడిన వెంటనే నోయల్ టాటా ట్వీట్ చేశారు.

2012లోనే తెరపైకి పేరు

ప్రచారానికి దూరంగా ఉండే నోయల్ టాటా పేరు నిజానికి 2012లోనే రతన్ టాటా తర్వాత టాటా గ్రూప్ చైర్మన్‌గా తెరపైకి వచ్చింది. అయితే అప్పట్లో ఆయన తన బావమరిది సైరస్ మిస్త్రీకి ఈ పదవి కట్టబెట్టేందుకు వీలుగా ఆ పదవిపై పెద్దగా ఆసక్తి చూపలేదంటారు. ఇప్పుడు రతన్ టాటా, సైరస్ మిస్త్రీ ఇద్దరూ లేకపోవడంతో ఇక టాటా గ్రూప్ సారథ్యం స్వీకరించేందుకు నోయల్ టాటా కాదనలేదని సమాచారం.

టాటాల మనిషే

రతన్ టాటా సవతి సోదరుడైన నోయల్ టాటాకు.. టాటా గ్రూప్‌తో నలభై ఏళ్లకుపైగా అనుబంధం ఉంది. టాటా గ్రూప్ రిటైల్ కంపెనీ 'ట్రెంట్' బహుముఖ విస్తరణలో నోయల్ టాటాది కీలక పాత్ర. 1998లో ఒక స్టోర్‌తో ప్రారంభించి వివిధ ఫార్మాట్లలో ఆ సంస్థను 700కుపైగా స్టోర్లకు విస్తరించారు. వెస్ట్‌సైడ్, జుడియో, క్రోమాతో పాటు ఇటీవల టాటాల గూటికి చేరిన బిగ్ బాస్కెట్ వంటి కంపెనీలన్నీ ట్రెంట్ గొడుకు కిందే పనిచేస్తాయి. లిస్టెడ్ కంపెనీ అయిన ట్రెంట్ ప్రస్తుత మార్కెట్ క్యాప్ రూ.1.81 లక్షల కోట్ల వరకు ఉంది. ఇదిగాక టాటా గ్రూప్ కంపెనీలైన వోల్టాస్, టాటా ఇంటర్నేషనల్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ వంటి అనేక టాటా గ్రూప్ కంపెనీలకూ నోయల్ చైర్మన్‌గా ఉన్నారు. వీటికి తోడు టాటా స్టీల్, టైటాన్ కంపెనీలకు వైస్ చైర్మన్‌గానూ నోయల్ టాటా వ్యవహరిస్తున్నారు.

కుటుంబ నేపథ్యం

నావెల్ హెచ్ టాటా.. నోయల్ టాటా తండ్రి. తల్లి సిమోన్ హెచ్ టాటా స్విట్జర్లాండ్‌కు చెందిన వ్యాపారవేత్త. సిమోన్ హెచ్ టాటా కంటే ముందే నావెల్ హెచ్ టాటా రతన్ టాటా తల్లి సూనూ కమిశారియట్‌ను వివాహం చేసుకున్నారు. ఆ పెళ్లి ద్వారా నావెల్ హెచ్ టాటాకు రతన్, జిమ్మీ జన్మించారు. ఈ ముగ్గురు అన్నదమ్ముల్లో నోయల్ టాటా మాత్రమే వివాహితుడు. రతన్ టాటా, జిమ్మీ టాటా అవివాహితులు. నోయల్ టాటా భార్య ఆలూ మిస్త్రీ.. రతన్ టాటా తర్వాత టాటా గ్రూప్ పగ్గాలు చేపట్టిన సైరస్ మిస్త్రీకి స్వయానా సోదరి. షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ అధినేత పల్లోంజీ మిస్త్రీ కుమార్తె.

షాపూర్జీ పల్లోంజీ కుటుంబానికి టాటా సన్స్‌లో 18.4 శాతం వాటా ఉన్న సంగతి తెలిసిందే. అంతేకాదు టాటా సన్స్‌లో షాపూర్జీ పల్లోంజీ కుటుంబం అతిపెద్ద ప్రైవేట్ వాటాదారుగా ఉంది. నోయల్ టాటా-ఆలూ మిస్త్రీ దంపతులకు లీ, మాయ అనే కుమార్తెలతో పాటు నెవిల్లే అనే ఒక కుమారుడు ఉన్నారు. ఇందులో లీ టాటా.. ప్రస్తుతం తాజ్ హోటల్స్‌ను నిర్వహించే ది ఇండియన్ హోటల్స్ వైస్ ప్రెసిడెంట్‌గా, మాయా టాటా క్యాపిటల్ కంపెనీలో ఉన్నత స్థానాల్లో పని చేస్తున్నారు. కుమారుడు నెవిల్లే కూడా ట్రెంట్, స్టార్ బజార్ సారథ్య బాధ్యతలు చూసుకుంటున్నారు.

ఆదాయ పన్ను వసూళ్లలో 18 శాతం వృద్ధి

న్యూఢిల్లీ: ఆదాయ పన్ను (ఐటీ) నికర వసూళ్లు అక్టోబరు 10వ తేదీ నాటికి 18.3 శాతం పెరిగి రూ.11.25 లక్షల కోట్లకు చేరాయి. అందులో వ్యక్తిగత ఐటీ వసూళ్లు రూ.5.98 లక్షల కోట్లు కాగా కార్పొరేట్ పన్ను వసూళ్లు రూ.4.94 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇవికాకుండా సెక్యూరిటీ లావాదేవీల పన్ను (ఎస్‌టీటీ) రూపంలో రూ.30,630 కోట్లు, ఇతర పన్నులు రూ.2150 కోట్లు ఉన్నాయి. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన పన్ను వసూలు మొత్తం రూ.9.51 లక్షల కోట్లు. కాగా ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అక్టోబరు 10వ తేదీ మధ్య కాలంలో పన్ను రిఫండ్స్ మొత్తం రూ.2.31 లక్షల కోట్లుంది. గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే ఇది 46 శాతం అధికం. స్థూల ప్రాతిపదికన ప్రత్యక్ష పన్ను వసూళ్లు 22.3 శాతం పెరిగి రూ.13.57 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఇందులో వ్యక్తిగత ఐటీ వసూలు రూ.7.13 లక్షల కోట్లు కాగా కార్పొరేట్ పన్ను వసూలు రూ.6.11 లక్షల కోట్లుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్నుల రూపంలో మొత్తం రూ.22.07 లక్షల కోట్లు వసూలు చేయాలన్నది ప్రభుత్వం బడ్జెట్లో నిర్దేశించిన లక్ష్యం.

తగ్గిన ఫారెక్స్ నిల్వలు

న్యూఢిల్లీ: విదేశీ మారకం (ఫారెక్స్) నిల్వలు అక్టోబరు 4తో ముగిసిన వారంలో 370.9 కోట్ల డాలర్ల మేరకు తగ్గి 70,117.60 వద్ద స్థిరపడ్డాయని ఆర్‌బీఐ గణాంకాలు వెల్లడించాయి. అంతకు ముందు వారంలో ఇవి చారిత్రక గరిష్ఠ స్థాయి 70,488.50 కోట్ల డాలర్లుగా నమోదయ్యాయి. ఇదే వారంలో బంగారం నిల్వలు 4 కోట్ల డాలర్ల మేరకు దిగజారి 6,575.6 కోట్ల డాలర్ల వద్ద స్థిరపడ్డాయి.

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	77,400 ▲	70,950 ▲	1,02,000 ▲
ముంబై	75,623 ▲	69,271 ▲	89,963 ▲

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

12వ తేదీ			
హైదరాబాద్	510	విజయవాడ	525
వరంగల్	512	గోదావరి	525
చిత్తూరు	538	విశాఖపట్నం	525
		డజను గుడ్లు రూ. 78	

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	114	విజయవాడ	125
వరంగల్	114	గుంటూరు	125
కరీంనగర్	114	ఒంగోలు	125
మహబూబ్‌నగర్	114	చిత్తూరు	126
కర్నూలు	114	నెల్లూరు	126
విశాఖపట్నం	120	అనంతపురం	126
గోదావరి	125		

పారిశ్రామికం నేలచూపు

న్యూఢిల్లీ: సుమారు రెండు సంవత్సరాల అనంతరం దేశంలో పారిశ్రామికోత్పత్తి ఆగస్టు నెలలో తొలిసారిగా ప్రతికూల వృద్ధిలో ప్రవేశించింది. మైనింగ్, విద్యుదుత్పత్తి రంగాల ఉత్పత్తి క్షీణత కారణంగా పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ) గత ఏడాది ఆగస్టుతో పోల్చితే మైనస్ 0.1 శాతానికి దిగజారింది. జూలై నెల పారిశ్రామికోత్పత్తి వృద్ధి రేటును కూడా 4.8 శాతం నుంచి 4.7 శాతానికి కుదించారు. గత ఏడాది ఆగస్టులో ఐఐపీ వృద్ధి రేటు 10.9 శాతం ఉండగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-ఆగస్టు నెలల మధ్య కాలంలో ఐఐపీ వృద్ధి రేటు 4.2 శాతానికి పరిమితమైంది. గత ఏడాది ఇదే కాలంలో ఇది 6.2 శాతంగా ఉంది. ఈ ఆగస్టులో మైనింగ్ రంగం మైనస్ 4.3 శాతం, తయారీ రంగం 0.1 శాతం, విద్యుత్ రంగం మైనస్ 3.7 శాతం వృద్ధిని నమోదు చేశాయి. 2022 అక్టోబరులో నమోదైన 4.1 శాతం ప్రతికూల వృద్ధి తర్వాత ఐఐపీ నెగిటివ్ జోన్‌లోకి రావడం ఇదే ప్రథమం.

అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లో మార్కెట్

ముంబై: పారిశ్రామికోత్పత్తి గణాంకాలు వెలువడడానికి ముందు ఇన్వెస్టర్లలో నెలకొన్న అప్రమత్తత, అమ్మకాల ఒత్తిడి ప్రభావంతో శుక్రవారం స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. కొద్ది రోజులుగా విదేశీ నిధులు తరలిపోతూ ఉండడం, రూపాయి బలహీనత, ప్రపంచ భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇన్వెస్టర్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. బ్యాంకింగ్, యుటిలిటీ, ఫైనాన్షియల్ విభాగాల షేర్లలో ఇన్వెస్టర్లు అమ్మకాలు సాగించారు. అయితే మెటల్ విభాగం షేర్లలో జోరుగా కొనుగోళ్లు సాగడంతో నష్టాలు కొంత మేరకు పరిమితం అయ్యాయి. మొత్తం మీద ఆటుపోట్లతో సాగిన పయనంలో సెన్సెక్స్ 230.05 పాయింట్ల నష్టంతో 81381.36 వద్ద ముగియగా నిఫ్టీ 34.20 పాయింట్ల నష్టంతో 24,964.25 వద్ద ముగిసింది. మార్కెట్‌ను ఉత్తేజపరిచే వార్తలేవీ లేకపోవడం వల్ల ట్రేడింగ్ పూర్తిగా సైడ్‌వేస్ ధోరణిలో సాగిందని విశ్లేషకులంటున్నారు.

ట్రాఫిక్‌సోల్ ఐటీఎస్ టెక్నాలజీస్‌పై సెబీ దర్యాప్తు: ఎస్ఎంఈ విభాగంలోని ట్రాఫిక్‌సోల్ ఐటీఎస్ టెక్నాలజీస్ షేర్ల లిస్టింగ్‌ను నిలిపివేయాలని బీఎస్ఈని సెబీ ఆదేశించింది. ఐపీఓకు అనుమతి కోరుతూ సమర్పించిన దరఖాస్తులో సంస్థ చేసినట్టు చెబుతున్న తప్పుడు ప్రకటనలపై సవివరమైన దర్యాప్తు చేపట్టాలని సెబీ నిర్ణయించింది. ఈ దర్యాప్తు 30 రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని సెబీ గడువు పెట్టింది. ఆ సంస్థ ఐపీఓ ద్వారా సేకరించిన సొమ్మును వడ్డీ ఆర్జించే ఎస్క్రో ఖాతాలో భద్రపరచాలని బీఎస్ఈకి సూచించింది. ఎస్ఎంఈ వేదిక ద్వారా కంపెనీ షేర్ల లిస్టింగ్‌ను బీఎస్ఈ వాయిదా వేసిన 30 రోజుల అనంతరం సెబీ నుంచి ఈ ఆదేశాలు వెలువడ్డాయి. రూ.66-70 ధరల శ్రేణిలో జారీ అయిన ఈ ఐపీఓకి 345 రెట్లు అధిక సబ్‌స్క్రిప్షన్ లభించింది. రూ.45 కోట్లు వసూలు చేయాలన్నది లక్ష్యం కాగా రూ.10,000 కోట్లకు పైబడిన బిడ్లు దాఖలయ్యాయి.

- బర్నర్స్ తయారీ కంపెనీ మయూఖ్ డీల్ ట్రేడ్ లిమిటెడ్.. రైట్స్ ఇష్యూ ద్వారా రూ.49 కోట్లు సమీకరించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కంపెనీ బోర్డు ఆమోదం లభించిందని తెలిపింది. అలాగే రూ.5 ముఖ విలువతో కూడిన ప్రతి షేరును రూ.1 ముఖ విలువతో కూడిన ఐదు షేర్లుగా విభజించేందుకు కూడా బోర్డు ఆమోదం లభించిందని వెల్లడించింది.

ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపాయి

ముంబై: ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌తో రూపాయి మారకం రేటు రోజురోజుకీ కుదేలవుతోంది. శుక్రవారం మరో 12 పైసలు నష్టపోయి రూ.84.10 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం రేటు ఇంత కనిష్ఠ స్థాయికి పడిపోవడం ఇదే మొదటిసారి. శుక్రవారం ఉదయం గురువారంతో పోలిస్తే ఒక పైసా నష్టంతో రూ.83.97 వద్ద కొద్దిగా మెరుగ్గానే ప్రారంభమైనా ఇంట్రాడేలో రూ.83.96-84.10 మధ్య ట్రేడైంది. చివరికి గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.84.10 వద్ద ముగిసింది. స్టాక్ మార్కెట్లో కొనసాగుతున్న ఎఫ్‌పీఐల అమ్మకాలు, పశ్చిమాసియా ఉద్రిక్తతలతో మండుతున్న చమురు ధర ఇందుకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి.

టయోటా కిర్లోస్కర్ కొత్త అర్బన్ క్రూయిజర్ హైరైడర్



బెంగళూరు: టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) మార్కెట్లోకి ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌ను విడుదల చేసింది. ప్రీమియం యాక్సెసరీస్ ప్యాకేజీ, స్పోర్టినెస్, మరింత కంఫర్ట్‌తో దీన్ని తీసుకువచ్చింది. జీ, వీ వేరియంట్స్‌తో హైబ్రిడ్, నియో డ్రైవ్ పవర్‌ట్రెయిన్స్‌తో ఇది అందుబాటులో ఉండనుంది. దేశవ్యాప్తంగా ఉన్న టయోటా డీలర్‌షిప్ కేంద్రాల్లో సమగ్ర ప్యాకేజీతో ఈ అర్బన్ క్రూయిజర్ అందుబాటులో ఉంటుందని టీకేఎం వెల్లడించింది.

- జేఎం ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ (జేఎంఎఫ్‌హెచ్‌ఎల్ఎల్).. ఆంధ్రప్రదేశ్‌లో తన కార్యకలాపాలను మరింతగా విస్తరించింది. ఇందులో భాగంగా ఏలూరులో కంపెనీ కొత్త శాఖను ప్రారంభించింది. జేఎంఎఫ్‌హెచ్‌ఎల్ఎల్‌కు రాష్ట్రంలో ఇది 10వ శాఖ. ఈ కొత్త శాఖ ఏర్పాటుతో దేశవ్యాప్తంగా మొత్తం బ్రాంచీల సంఖ్య 126కి చేరింది.
- ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన సంస్థ అల్ట్రావయొలెట్.. ఆంధ్రప్రదేశ్ మార్కెట్లోకి అడుగుపెట్టింది. ఇందులో భాగంగా విశాఖపట్నంలో తొలి యూవీ స్పేస్ స్టేషన్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. ఈ సెంటర్‌లో 10.3 కిలోవాట్ ఎస్ఆర్‌బీ7 లిథియం అయాన్ బ్యాటరీతో కూడిన ఎఫ్77 మాక్ 2 ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ అందుబాటులో ఉంటాయి.
- ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ కంపెనీ వారివో మోటార్ ఇండియా.. బ్యాటరీ స్మార్ట్‌తో జట్టు కట్టింది. ఒప్పందంలో భాగంగా బీ2బీ ఎలక్ట్రిక్ మొబిలిటీ కోసం బ్యాటరీ స్వాపింగ్ టెక్నాలజీని బ్యాటరీ స్మార్ట్ అందించనుంది. వచ్చే ఏడాది చివరి నాటికి బీ2బీ విభాగంలో 20 వేల స్కూటర్లను విక్రయించాలని వారివో లక్ష్యంగా పెట్టుకుంది. ఈ వాహనాలకు అవసరమైన బ్యాటరీ స్వాపింగ్ సేవలను అందించేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని వారివో భావిస్తోంది.

మహిళల వరల్డ్‌కప్‌లో నేడు

న్యూజిలాండ్ X శ్రీలంక	మ. 3.30
బంగ్లాదేశ్ X దక్షిణాఫ్రికా	రా. 7.30

టార్గెట్.. క్లీన్‌స్వీప్

మ్యాచ్ రా. 7 గం.నుంచి స్పోర్ట్స్ 18లో...

టీమిండియాలో మార్పులు ? బంగ్లాతో నేడు ఆఖరి టీ20

ఉప్పల్ వేదికగా పోరు



ఉప్పల్ మైదానంలో పిచ్‌ని పరిశీలిస్తున్న కెప్టెన్ సూర్యకుమార్

హైదరాబాద్: తొలి రెండు టీ20ల్లో ఏకపక్ష విజయాలు సాధించిన భారత్..బంగ్లాదేశ్‌తో ఆఖరి మ్యాచ్‌లోనూ ఆ జోరు కొనసాగించడం ద్వారా సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలని భావిస్తోంది. రెండు జట్ల మధ్య మూడో, చివరి మ్యాచ్ శనివారం ఇక్కడ జరగనుంది. మరోవైపు ఈ మ్యాచ్‌లో గెలుపొంది వెటరన్ మహ్మదుల్లాకు విజయంతో వీడ్కోలునివ్వాలని బంగ్లాదేశ్ పట్టుదలగా ఉంది. సిరీస్‌ను టీమిండియా ఇప్పటికే సొంతం చేసుకున్న నేపథ్యంలో రిజర్వ్ ఆటగాళ్లను పరిశీలించే అవకాశముంది. దాంతో లెగ్‌స్పిన్నర్ రవి బిష్ణోయ్, హైదరాబాద్ బ్యాటర్ తిలక్ వర్మ, జితేశ్ శర్మ, హర్షిత్ రాణాల్లో ఒకరిద్దరికి స్థానం దక్కవచ్చు. రెండు మ్యాచ్‌ల్లోనూ ఓపెనర్లు సంజూ శాంసన్, అభిషేక్ శర్మ అంచనాలను అందుకోలేకపోయారు. మొదటి టీ20లో ఇద్దరూ తక్కువ స్కోర్లకే అవుట్‌కాగా..ఢిల్లీ మ్యాచ్‌లో చక్కటి ఆరంభాలను భారీ స్కోర్లుగా మలచలేకపోయారు. ఇక..తెలుగు ఆటగాడు నితీశ్ కుమార్‌పై మరోసారి అందరి దృష్టి నిలిచింది. రెండో టీ20లో బంగ్లాదేశ్ బౌలర్లను ఎడాపెడా బాదేసిన నితీష్..బౌలింగ్‌లోనూ రాణించి రెండు వికెట్లు పడగొట్టాడు. సుదీర్ఘకాలం తర్వాత జట్టులో చోటు దక్కించుకున్న మిస్టర్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి రెండు మ్యాచ్‌ల్లోనూ సత్తా చాటాడు. స్పీడ్‌స్టర్ మయాంక్ యాదవ్ 150 కి.మీ.లకుపైగా వేగంతో ఆకట్టుకున్నాడు. 38 ఏళ్ల బంగ్లా వెటరన్ ఆటగాడు మహ్మదుల్లా ఆఖరి టీ20 మ్యాచ్ ఆడబోతున్నాడు. ఢిల్లీలో జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ టాపార్డర్ బ్యాటర్లంతా విఫలమైన వేళ..మహ్మదుల్లా (41)నే చెప్పుకోతగ్గ స్కోరు చేయడం గమనార్హం. మరి..విజయంతో అతడికి వీడ్కోలు పలకాలంటే బంగ్లాదేశ్ బ్యాటర్లతోపాటు బౌలర్లు అద్భుతంగా రాణించక తప్పదు.



షంటో

జట్లు (అంచనా)

భారత్: సూర్యకుమార్ (కెప్టెన్), సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్, రింకూ సింగ్, హార్దిక్, పరాగ్, సుందర్, వరుణ్/బిష్ణోయ్, అర్ష్‌దీప్, మయాంక్ యాదవ్/హర్షిత్.

బంగ్లాదేశ్: షంటో (కెప్టెన్), పర్వేజ్, లిట్టన్ (కీపర్), తౌహిద్, మహ్మదుల్లా, మెహిదీహసన్, మెహిదీహసన్ మిరాజ్, రిషద్, టస్కిన్, తన్జిమ్ సకీబ్, ముస్తాఫిజుర్

పిచ్: ఈ పిచ్‌పై 2024 ఐపీఎల్‌లో మూడు జట్లు తొలుత బ్యాటింగ్ చేసి 200లకుపైగా పరుగులు చేసి గెలుపొందాయి. అంటే..పరుగుల వరద ఖాయమన్నమాట.

వాతావరణం.. గత రెండు రోజులుగా హైదరాబాద్‌లో సాయంత్రం వేళ వర్షం కురుస్తోంది. శుక్రవారం కూడా భారీ వర్షం కురవడంతో మైదానాన్ని కవర్లతో కప్పాల్సి వచ్చింది. దాంతో బంగ్లాదేశ్ జట్టు ప్రాక్టీస్‌కు అంతరాయం కలిగింది. శనివారం ఉదయం వర్షం కురిసే అవకాశం 40 శాతం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. అయితే మ్యాచ్ సమయంలో వర్షానికి లేకపోయినా, ఆకాశం మేఘావృతమై ఉంటుందని సమాచారం.



టీమిండియా క్రికెటర్ మహ్మద్ సిరాజ్ డీఎస్పీగా విధుల్లో చేరాడు. శుక్రవారం హైదరాబాద్‌లో డీజీపీ జితేందర్ రెడ్డిని ఆయన కార్యాలయంలోనే మర్యాదపూర్వకంగా కలిసి జాయినింగ్ రిపోర్టును అందించాడు. రాష్ట్ర కేబినెట్ తీర్మానం మేరకు నిబంధనలను సడలించి, ప్రత్యేక జీవో విడుదల చేసి సిరాజ్‌కు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చారు.



ఆస్ట్రేలియా హ్యాట్రిక్

9 వికెట్లతో పాకిస్థాన్‌పై గెలుపు
మహిళల టీ20 వరల్డ్ కప్

దుబాయ్: డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా టీ20 వరల్డ్ కప్‌లో వరుసగా మూడో విజయంతో హ్యాట్రిక్ కొట్టింది. శుక్రవారం జరిగిన గ్రూప్ 'ఏ' మ్యాచ్‌లో తొమ్మిది వికెట్లతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. తద్వారా గ్రూప్ టాపర్ స్థానాన్ని మరింత పటిష్టం చేసుకోవడంతో సెమీఫైనల్ స్థానాన్ని దాదాపు ఖాయం చేసుకుంది. మొదట పాకిస్థాన్ 19.5 ఓవర్లలో 82 పరుగులకే కుప్పకూలింది. అలియా రియాజ్ (26), సిద్రా అమీన్ (12), ఇరామ్ జావెద్ (12) మోస్తరుగా ఆడారు. గార్డెనర్ నాలుగు, సదర్లాండ్, వేరామ్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఇక స్వల్ప లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 11 ఓవర్లలో 83/1 స్కోరుతో ఛేదించింది. కెప్టెన్ హీలీ (37 రిటైర్డ్ హర్ట్), ఎలీస్ పెర్రీ (22 నాటౌట్) మెరిశారు. గార్డెనర్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచింది. ఆదివారం జరిగే తదుపరి మ్యాచ్‌లో భారత్‌ను ఆస్ట్రేలియా ఢీకొననుంది.

సంక్షిప్తస్కోర్లు: పాకిస్థాన్: 19.5 ఓవర్లలో 82 ఆలౌట్ (అలియా రియాజ్ 26, సిద్రా అమీన్ 12, ఇరామ్ జావెద్ 12, గార్డెనర్ 4/21, సదర్లాండ్ 2/15, వేరామ్ 2/16); **ఆస్ట్రేలియా:** 11 ఓవర్లలో 83/1 (హీలీ 37 రిటైర్డ్ హర్ట్, ఎలీస్ పెర్రీ 22 నాటౌట్, గార్డెనర్ 7 నాటౌట్, సాదియా ఇక్బాల్ 1/17).

ఫైనల్లో అలాస్కన్‌తో త్రివేణి ఢీ

లండన్: గ్లోబల్ చెస్ లీగ్ ఫైనల్లో టేబుల్ టాపర్ పీబీజీ అలాస్కన్ నైట్స్‌తో త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ అమీతుమీ తేల్చుకోనుంది. శుక్రవారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో త్రివేణి 9-7తో ఆల్పైన్ ఎస్‌జీ పైపర్స్‌పై గెలిచింది. ఇతర మ్యాచ్‌ల్లో అలాస్కన్ నైట్స్ 14-5తో అమెరికన్ గ్యాంబిట్స్‌పై, గ్యాంజీస్ గ్రాండ్‌మాస్టర్స్ 12-4తో అప్‌గ్రాడ్ ముంబా మాస్టర్స్‌పై నెగ్గాయి. లీగ్ దశ ముగిసేసరికి అలాస్కన్ 114 పాయింట్లతో టాప్‌లో నిలవగా, త్రివేణి 99 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. శనివారం ఫైనల్ జరగనుంది.

కివీస్‌తో టెస్టులకు రోహిత్ సేన ఇదే..

రిజర్వ్ ఆటగాడిగా నితీశ్



ముంబై: స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరగనున్న మూడు టెస్టుల సిరీస్‌కు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. రోహిత్ శర్మ సారథ్యంలోని ఈ జట్టుకు బుమ్రాను వైస్‌కెప్టెన్‌గా నియమించారు. ఈనెల 16న బెంగళూరులో జరిగే తొలి టెస్టుతో ఈ సిరీస్ ఆరంభమవనుంది.

జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్),బుమ్రా (వైస్ కెప్టెన్)యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫ్‌రాజ్ ఖాన్, రిషభ్ పంత్ (వికెట్‌కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్‌కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ఆకాష్‌దీప్;

రిజర్వ్ ప్లేయర్లు: నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, మయాంక్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ

సెమీస్‌లో రష్మిక

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఐటీఎఫ్ మహిళల వరల్డ్ టెన్నిస్ టూర్ మైసూర్ ఓపెన్‌లో హైదరాబాద్ అమ్మాయి శ్రీవల్లి రష్మిక సెమీఫైనల్లో ప్రవేశించింది. శుక్రవారం జరిగిన క్వార్టర్స్ పోరులో శ్రీవల్లి 6-2, 6-2తో భారత్‌కే చెందిన ఆకాంక్షపై నెగ్గి టైటిల్‌కు చేరువైంది. అంతకుముందు జరిగిన ప్రీక్వార్టర్స్‌లో రష్మిక 6-1, 6-3తో తనీషా కశ్యప్‌పై గెలుపొందింది.

చెలరేగిన ఆంధ్ర బౌలర్లు

విదర్భ 118 ఆలౌట్



శశికాంత్ (3/31)

నాగ్‌పూర్: ఆంధ్ర పేస్ బౌలర్లు చెలరేగడంతో రంజీ సీజన్ తొలి మ్యాచ్‌లో విదర్భ జట్టు కుప్పకూలింది. సొంతగడ్డపై శుక్రవారం మొదలైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన విదర్భ.. పిచ్‌ని సరిగా అంచనా వేయలేక తొలి ఇన్నింగ్స్‌లో 38.5 ఓవర్లలో కేవలం 118 పరుగులకే ఆలౌటైంది. అక్షయ్ వాడ్కర్ (46 నాటౌట్) మినహా అందరూ విఫలమయ్యారు. ఆంధ్ర పేసర్లు శశికాంత్ (3/31), స్టీఫెన్ (2/43), సత్యనారాయణ రాజు (2/26)తోపాటు స్పిన్నర్ లలిత్ మోహన్ (2/18) అదరగొట్టారు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ చేపట్టిన ఆంధ్ర జట్టు 33 ఓవర్లలో వికెట్ నష్టానికి 114 పరుగులు చేసింది. అభిషేక్ రెడ్డి (62 నాటౌట్), షేక్ రషీద్ (49 నాటౌట్) క్రీజులో ఉన్నారు. హనుమ విహారి (1) విఫలమయ్యాడు.

పాక్‌కు ఘోర పరాభవం

ఇన్నింగ్స్ తేడాతో ఇంగ్లండ్ విజయం



జాక్ లీచ్ (4/30)

ముల్తాన్: టెస్టు క్రికెట్ చరిత్రలోనే ఘోర పరాజయాన్ని పాకిస్థాన్ జట్టు మూటగట్టుకుంది. శుక్రవారం ముగిసిన తొలి టెస్టులో ఇంగ్లండ్ జట్టు ఇన్నింగ్స్ 47 పరుగుల తేడాతో భారీ విజయాన్ని అందుకుంది. ఓవర్‌నైట్ స్కోరు 152/6తో ఆఖరి రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన పాకిస్థాన్ 220 పరుగులకు ఆలౌటైంది. 11వ నెంబర్ ఆటగాడు అబ్రార్ అహ్మద్ జ్వరం కారణంగా బ్యాటింగ్‌కు దిగలేదు. సల్మాన్ ఆగా (63), ఆమెర్ జమాల్ (55 నాటౌట్) రాణించారు. ఐదోరోజు పతనమైన మూడు వికెట్లనూ జాక్ లీచ్ సాధించాడు. మొత్తంగా లీచ్‌కు నాలుగు వికెట్లు దక్కాయి. కాగా 147 సంవత్సరాల టెస్ట్ క్రికెట్ చరిత్రలో మొదటి ఇన్నింగ్స్‌లో 500కు పైగా పరుగులు సాధించి..ఇన్నింగ్స్ తేడాతో ఓటమిపాలైన తొలి జట్టుగా పాక్ అపఖ్యాతిని మూటగట్టుకుంది. మొదటి ఇన్నింగ్స్‌లో పాక్ 556, ఇంగ్లండ్ 7 వికెట్లకు 823 (డిక్లేర్డ్) పరుగులు చేశాయి. కాగా 2021 ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకూ పాకిస్థాన్ జట్టుకు సొంతగడ్డపై విజయం దక్కలేదు. అప్పటినుంచి 11 టెస్టులాడి ఏడు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది.

దేవర 2లో రణ్‌బీర్, రణ్‌వీర్?



ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన 'దేవర' చిత్రం ఇటీవలే విడుదలై పాన్ ఇండియా స్థాయిలో ఘన విజయం అందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి కొనసాగింపుగా రాబోతున్న 'దేవర 2' చిత్రం గురించి పలు ఆసక్తికర విషయాలను కొరటాల శివ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. 'దేవర' చిత్రంలో విలన్ పాత్రలో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్, కథానాయికగా జాన్వీకపూర్ నటించారు. వీరితో పాటు రెండో భాగంలో మరికొందరు బాలీవుడ్ తారలు భాగమవనున్నారని ఆయన చెప్పారు. 'దేవర 2'లో కొన్ని అతిథి పాత్రలు ఉన్నాయి. అవి కథలో చాలా కీలకంగా ఉంటాయి. రణ్‌వీర్‌సింగ్, రణ్‌బీర్‌కపూర్ లాంటి బాలీవుడ్ స్టార్స్ ఆ పాత్రల్లో నటిస్తే బాగుంటుందని నాకు అనిపిస్తోంది. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. జరుగుతుందో లేదో తెలియదు కాబట్టి ఇప్పుడే దీని గురించి నేను ఎక్కువ మాట్లాడకూడదు. కొంతమంది తెలుగు, తమిళ హీరోలు అయినా ఆ పాత్రలు పోషిస్తే బావుంటుంది. వారి పేర్లు చెబితే ఇప్పటి నుంచే ఊహాగానాలు మొదలవుతాయి కాబట్టి చెప్పడం లేదు. త్వరలోనే వివరాలు ప్రకటిస్తాం' అన్నారు.



వశిష్ట దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' సెట్స్‌లో సందడి నెలకొంది. శుక్రవారం వెంకటేశ్, దర్శకుడు అనిల్ రావిపూడి ఈ మూవీ సెట్స్‌కు వచ్చారు. ఈ సందర్భంగా చిరంజీవితో కలసి వెంకటేశ్, అనిల్ రావిపూడి, మీనాక్షీ చౌదరి, ఐశ్వర్య రాజేశ్ దిగిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి.

రాజకీయాల్లోకి సాయాజీ షిండే



వెండితెరపై విలన్, కమెడియన్ పాత్రల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మరాఠా నటుడు సాయాజీషిండే రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. శుక్రవారం ఆయన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ)లో చేరారు. అజిత్‌పవార్ స్వయంగా కండువా కప్పి సాయాజీ షిండేను పార్టీలోకి ఆహ్వానించారు. అజిత్‌పవార్ పనితీరు నచ్చి ఎన్సీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు షిండే తెలిపారు. త్వరలో మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్సీపీ తరఫున ప్రచారం చేయడంతో పాటు సాయాజీ షిండే ఎమ్మెల్యేగా బరిలో నిలవనున్నారని సమాచారం.

దర్శి ఎక్సైజ్ సర్కిల్‌లో..
మద్యం షాపులకు 375 దరఖాస్తులు

దర్శి, అక్టోబరు 11: దర్శి ఎక్సైజ్ పరిధిలో మద్యం షాపులకు 3751 దరఖాస్తులు దాఖలయ్యాయి. సర్కిల్ పరిధిలో మొత్తం 23 మద్యం షాపులు ఉన్నాయి. దర్శి మండలంలో తొమ్మిది షాపులకు 142 దరఖాస్తులు, దొనకొండ మండలంలో మూడు షాపులకు 50, కురిచేడు మండలంలో మూడు షాపులకు 55, ముండ్లమూరు మండలంలో నాలుగు షాపులకు 68, తాళ్ళూరు మండలంలో నాలుగు షాపులకు 59 దరఖాస్తులు దాఖలయ్యాయి. తొలుత మందకొడిగా దాఖలైనప్పటికీ చివరి రెండురోజుల్లో దరఖాస్తులు వెల్లువలా వచ్చాయి. 14వ తేదీన లాటరీ పద్ధతిలో షాపులు కేటాయిస్తారు.

కనిగిరి నియోజకవర్గంలో 386 దరఖాస్తులు

కనిగిరి, అక్టోబరు 11: కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని ఐదు మండలాలైన కనిగిరి, పామూరు, పీసీపల్లి, వెలిగండ్ల, సీఎస్‌పురం మండలాల్లో 19 షాపులకు 386 దరఖాస్తులు వచ్చినట్టు ఎక్సైజ్ సీఐ విజయభాస్కర్‌రావు తెలిపారు. కనిగిరి మున్సిపాల్టీ పరిధిలో ఆరు షాపులు, రూరల్‌లో మూడు షాపులు ఉన్నాయి. వాటిలో షాపు నెంబర్ 118కి 21 దరఖాస్తులు వచ్చినట్టు చెప్పారు. కనిగిరి మండలంలోని 9 షాపులకు 112, పామూరు మండలంలోని నాలుగు షాపులకు 98 దరఖాస్తులు వచ్చాయి. పీసీపల్లిలో రెండు షాపులకు 37, వెలిగండ్లలో 2 షాపులకు 39, సీఎస్‌పురంలో 2 షాపులకు 38 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు.

కాగా, కనిగిరి నియోజకవర్గంలోని 19 షాపులకు దాదపు 570 కి పైగా ధరఖాస్తులు వస్తాయని భావించిన అధికారులకు 386 మాత్రమే వచ్చాయి. 386 దరఖాస్తులకు రూ.7 కోట్ల 72లక్షలు ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది.

గొర్రెల దొంగల అరెస్ట్

దర్శి, అక్టోబరు 11: గొర్రెల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురిని దర్శి పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ వై.రామారావు కేసు వివరాలను వెల్లడించారు. నంద్యాల జిల్లా సిరివెళ్ల మండలం గోవిందపల్లి గ్రామానికి చెందిన పెనుగొండ కుళాయప్ప, నంద్యాల మండలం మెట్టుపల్లి గ్రామానికి చెందిన ఎరుకల చినఆంజనేయులు, బనాగానపల్లికి చెందిన దేవకొండ రమేష్ అనే నిందితులు గతేడాది దర్శి, ముండ్లమూరు, బేస్తవారపేట, నాగులుప్పలపాడు తదితర ప్రాంతాల్లో గొర్రెలను అపహరించటంతో ఆయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశానుసారం పోలీసుల అధికారులు బృందాలుగా ఏర్పడి గాలించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. తక్కువ సమయంలో నిందితులను పట్టుకున్న దర్శి ఎస్సై మురళి, ముండ్లమూరు ఎ స్సై నాగరాజును ఎస్పీ దామోదర్ అభినందించినట్లు సీఐ తెలిపారు. నిందితుల వద్ద ఉన్న రూ.రెండు లక్షల నగదును పోలీసులు స్వాధీ నం చేసుకున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

దర్శి, అక్టోబరు 11: మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు తమ్మిశెట్టి వెంకటయ్య మృతి చెందటంతో బాధిత కుటుంబాన్ని టీడీపీ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ శుక్రవారం పరామర్శించారు. వెంకటయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. సమాచారం తెలుసుకున్న డాక్టర్ లలిత్‌సాగర్ వారి ఇంటికి వెళ్లి బాధితులను ఓదార్చారు. అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టీడీపీ నాయకులు గొర్రె సుబ్బారెడ్డి, ఫణిదపు వెంకట్రామయ్య, అంబటి గోవిందరెడ్డి, తిరుపరెడ్డి, పెద పుల్లారెడ్డి, సుబ్బారెడ్డి, జంగం బాలయ్యసాని సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

Printed and published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Private Limited., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey Nos : 206/2 206/3, Chirala Road, Throvagunta (Village), Ongole Rural (Mandal)-523262. Editor: K.Srinivas, Ph.Nos.246660, 246661,
RNI No. APTEL/2004/12966. Managing Director : Vemuri Radha Krishna Founder: K.L.N. Prasad

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY





శ్రీశైలంలో మల్లికార్జున భ్రమరాంబదేవిని దర్శించుకున్న సందర్భంగా మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవిలకు ఆశీర్వచనం ఫొటో అందజేస్తున్న ఆలయ అధికారులు

మహిషాసురమర్దినీ.. జయ జయహే

దేవీశరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు మహిషాసురమర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. జయజయహే మహిషాసురమర్దిని కీర్తనలతో ఆలయ పరిసరాలు హోరెత్తగా భక్తులు పులకించిపోయారు. శనివారం దసరా పర్వదినం సందర్భంగా ఆలయాలు కిటకిటలాడాయి. తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న అమ్మవారి ఉత్సవ విగ్రహాలను పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

- బాపట్ల



బాపట్ల: శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రీమహిషాసురమర్దినిగా అమ్మవారు



బాపట్ల: చందోలులో శ్రీ మహిషాసురమర్దిని అలంకరణలో శ్రీబగళాముఖి అమ్మవారు



బాపట్ల పాతబస్టాండ్‌లో శ్రీ లక్ష్మీపద్మావతి సహిత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీ మహిషాసురమర్దిని దేవిగా అమ్మవారు



చుండూరు: వలివేరులో మహిషాసురమర్దిని అలంకారం



రేపల్లె: బూరుగులమ్మ దేవాలయంలో మహిషాసురమర్దినిగా అమ్మవారు

సిండికేట్.. బెదిరింపులు





- ముగిసిన మద్యం దరఖాస్తుల ప్రక్రియ
- జిల్లాలో 117 దుకాణాలకు 2100 దరఖాస్తులు
- రేపల్లె, అద్దంకి నియోజకవర్గాల్లో సిండికేట్
- వేమూరులో తీసికట్టుగానే దరఖాస్తుల దాఖలు

బాపట్ల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మద్యం దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైన దగ్గర నుంచి జిల్లాలో సిండికేట్, బెదిరింపుల పర్వం కొనసాగింది. ఈ పరిస్థితి దరఖాస్తుల సంఖ్యతో బహిర్గతమైంది. రేపల్లె, వేమూరు నియోజకవర్గాల పరిధిలో నేతల ప్రమేయం, స్థానికత అంశం తెరమీదకు తెచ్చి బెదిరింపుల పర్వానికి తెరలేపారు. రేపల్లె నియోజకవర్గంలో మద్యం షాపుల విషయంలో నేతలు జోక్యం చేసుకోవడంతో ఆ ప్రభావం దరఖాస్తుల సంఖ్యపై స్పష్టంగా కనపడింది. తొలుత ఈ నెల 9న మద్యం షాపులకు దరఖాస్తుకు తుదిగడువుగా ఎక్సైజ్ శాఖ పేర్కొంది. తర్వాత దీనిని రెండు రోజులు పొడిగించింది. దీంతో ఈ రెండు రోజుల వ్యవధిలోనే దాదాపు 950 దరఖాస్తులు వచ్చాయి. వేమూరు నియోజకవర్గంలో సిండికేట్‌కు తోడు భట్టిప్రోలులో 50,000 జనాభాకు 5 షాపులను ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ చేయడం కూడా లాభనష్టాల బేరీజుతో దరఖాస్తులు తక్కువ రావడానికి కారణమని సమాచారం. అద్దంకి రూరల్‌తో పాటు సంతమాగులూరు మండలాల పరిధిలో కూడా సిండికేట్ ప్రభావంతో దరఖాస్తుల సంఖ్య తీసికట్టుగా నమోదైంది మద్యం షాపుల దరఖాస్తుల ప్రక్రియకు శుక్రవారంతో తెరపడింది. జిల్లాలోని 117 షాపులకు 2100 దరఖాస్తులు రాగా ఒక్కో షాపు నగటు 18గా నమోదైంది. అత్యధికంగా పర్చూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 15 షాపులకు 445 రాగా, అత్యల్పంగా రేపల్లె పరిధిలోని 12 షాపులకు 131 దరఖాస్తులు దాఖలయ్యాయి. నియోజకవర్గాల వారీగా వచ్చిన దరఖాస్తుల నగటును పరిశీలిస్తే పర్చూరు నియోజకవర్గ పరిధిలో ఒక్కో షాపు నగటు 27.04గా నమోదైంది. తర్వాత స్థానాల్లో బాపట్ల 18.68, చీరాల 17.31, అద్దంకి 15, వేమూరు 14.56 నమోదు కాగా అత్యల్పంగా రేపల్లె నియోజకవర్గ పరిధిలో ఒక్కో షాపు నగటు 13.35 శాతంగా నమోదైంది. బాపట్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 19 షాపులకు 355, రేపల్లెలో 12 షాపులకు 131, వేమూరులో 12 షాపులకు 196, నగరంలో 12 షాపులకు 168, చీరాలలోని 24 షాపులకు 432, పర్చూరులో 15 షాపులకు 445, అద్దంకిలో 23 షాపులకు 345 దరఖాస్తులు వచ్చాయి

తక్కువగా వచ్చినవి...

రేపల్లె మున్సిపాలిటీ పరిధిలోని మూడు షాపులకు వరుసగా 16, 14, 12 దరఖాస్తులు వచ్చాయి. రూరల్‌లోని నాలుగు దుకాణాలకు వరుసగా 10, 10, 8, 9 మాత్రమే దాఖలయ్యాయి. భట్టిప్రోలు మండలం పరిధిలోని 5 షాపులకు వరుసగా 14, 8, 9, 10, 11 దరఖాస్తులు వచ్చాయి. అద్దంకి రూరల్ మండల పరిధిలోని రెండు షాపులకు 9, 8 రాగా, సంతమాగులూరు మండల పరిధిలోని 5 షాపులకు వరుసగా 12, 11, 10, 10, 10 దరఖాస్తులు వచ్చాయి. ఈ తీసికట్టు గణాంకాలన్నీ కూడా కొన్ని చోట్ల సిండికేట్ ప్రభావాన్ని సూచిస్తుండగా, మరికొన్ని చోట్ల రూ.2 లక్షల ఫీజుకు తోడు తర్వాత కట్టే లైసెన్సు ఫీజు కూడా భారీగా ఉండడంతో లాభసాటి కాదనే కోణంలో రూరల్ షాపులకు స్పందన నామమాత్రంగానే ఉన్నట్లు సమాచారం.

అత్యధికంగా..

మద్యం షాపుల దరఖాస్తుల విషయంలో పర్చూరు నియోజకవర్గ పరిధిలో ఆశావహులు పోటె త్తారు. ఇక్కడ సగటు 27 శాతం నమోదు కాగా, ఇంకొల్లు మండలంలోని మూడు షాపులకు వరుసగా 45, 47, 45 దరఖాస్తులు రాగా ఈ మండల పరిధిలో సగటు అత్యధికంగా 45.66 నమోదైంది. అత్యల్పంగా అద్దంకి రూరల్ పరిధిలో 8.5 శాతం.

ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నాం

- మల్లికార్జున భ్రమరాంబదేవిని దర్శించుకున్న మంత్రులు

రేపల్లె, అక్టోబరు 11: ప్రజలు సుభిక్షంగా ఉండాలని, రాష్ట్ర అభివృద్ధిలో ఆటంకాలు లేకుండా చూడాలని అమ్మవారిని కోరుకున్నట్లు మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. దసరా మహోత్సవాల సందర్భంగా శ్రీశైలంలోని మల్లికార్జునభ్రమరాంభదేవిని శుక్రవారం మంత్రులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వేదపండితులు మంత్రులకు వేద ఆశీర్వచనం చేసి ఆలయ జ్ఞాపికను అందజేశారు.

దుర్గాదేవి అనుగ్రహంతో పాడిపంటలతో కళకళలాడాలి

రాష్ట్ర ప్రజలు దుర్గాదేవి అనుగ్రహంతో పాడిపంటలతో కళకళలాడాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ప్రజలందరికీ ఆయన విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం ఎన్డీయే ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు. వంద రోజుల్లోనే ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అండగా ఉందన్నారు. రూ.4,500 కోట్లతో రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

ప్రముఖుల దసరా శుభాకాంక్షలు

బాపట్ల: జిల్లా ప్రజలకు అధికారులు, నాయకులు వేర్వేరు ప్రకటనల్లో శుక్రవారం దసరా శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి అందరి జీవితాల్లో విజయాలు చేకూర్చాలని వారు ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలియజేసినవారిలో ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, కలెక్టర్ జె.వెంకటమురళి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్, ఆర్డీవో గ్లోరియా, మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధనరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అన్నంసతీష్ ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

త్వరలో గుంటూరులో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం

- కొలనుకొండలో కియా షోరూమ్ ప్రారంభంలో మంత్రి లోకేశ్

తాడేపల్లి, అక్టోబరు 11: గుంటూరులో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణాన్ని అతి త్వరలోనే చేపడతామని, అన్ని పద్ధతి ప్రకారమే చేస్తామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం కొలనుకొండ బైపాస్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సింహా కియా షోరూమ్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. మంగళగిరిలో ఎయిమ్స్‌కు నీటి సరఫరాతోపాటు 100 పడకల ఆసుపత్రి నిర్మాణం త్వరలో చేపడతామని, మూడు నెలల్లో మంగళగిరిలో భూగర్భ డ్రెయినేజీ పనులు చేపడతామని తెలిపారు. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి పట్టాలు ఇస్తామని, పార్టీలో కష్టపడిన వారికి నామినేటెడ్ పోస్టులు ఇస్తామని వివరించారు. రోడ్ల నిర్మాణం కూడా త్వరలోనే చేపడతామని, ఐదేళ్లలో రోడ్లను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఫేక్ న్యూస్ ప్రచారంపై కఠిన చర్యలు తప్పవని, వరదసాయంపై వైసీపీ దుష్ప్ర చారం చేస్తుందని అన్నారు. వైసీపీ మాది రిగా మేము పరదాలు కట్టుకుని తిరగ డం లేదనీ, వరదలు వస్తే జగన్ కనీసం తాడేపల్లి ప్యాలెస్ గేటు దాటలేదన్నారు. రాయలసీమకు మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లు, సర్వీసింగ్‌లను ఉత్తరాంధ్రకు తీసుకువస్తామన్నారు. విండ్, సోలార్, పంప్ స్టోరేజి ప్రాజెక్టులు, సిమెంటు ఫ్యాక్టరీలు కర్నూలుకు, ఎలక్ట్రానిక్ మ్యానిఫ్యాక్చరింగ్ కంపెనీలు కడప, చిత్తూరుకు, ఆటోమొబైల్స్ అనంతపురంకు, ఉభయ గోదావరికి ఆక్వా, పెట్రో కెమికల్ పరిశ్రమలు కృష్ణా, గుంటూరుకు తీసుకువచ్చి అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి ఉన్నామన్నారు. జగన్‌రెడ్డి పాలనలో ఎన్ని కంపెనీలు తీసుకువచ్చారు, ఎన్ని ఉద్యోగాలు కల్పించారో బహిర్గతం చేయాలన్నారు. బుక్‌ల విషయంలో వైసీపీ నన్నుచూసి ఇన్‌స్పైర్ అయినట్టుందని బ్లూబుక్, గుడ్‌బుక్ అంటుందని లోకేశ్ అన్నారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అన్నారు. ఫేక్‌న్యూస్ ప్రచారంచేస్తే కఠినచర్యలు తప్పవన్నారు.



వేదికపై మంత్రులు లోకేశ్, పార్థసారథి, రామ్‌ప్రసాద్‌రెడ్డి తదితరులు

అట్టహాసంగా కియా కార్ల షోరూమ్ ప్రారంభం

తాడేపల్లి బైపాస్‌రోడ్ కొలనుకొండలో సుమారు 2.5 ఎకరాల సువిశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కియా కార్ల షోరూమ్‌ను మంత్రి లోకేశ్ ప్రారం భించారు. ఇక్కడ కియాకార్ల పూర్తిశ్రేణి విక్ర యాలతోపాటు అత్యంత అధునాతన పరికరాల తో రోజుకు 50కార్ల వరకు సర్వీస్ అందించగల విశాలమైన సర్వీస్ సెంటర్ కూడా ఏర్పాటు చే శారు. సింహా కియా డైరెక్టర్ రావెళ్ల సతీష్ మా ట్లాడుతూ 2019లో తమ మొదటి కియా షో రూంను విజయవాడలో ప్రారంభించామని, అనంతరం గుంటూరు, భీమవరంలో కూడా ఏర్పాటుచేశామన్నారు. అమరావతి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో కొలను కొండలో కియా కార్లషోరూమ్ ఏర్పాటు చేశామన్నారు.

కేడబ్ల్యూడీ కమిటీ కోసం తీవ్ర పోటీ

- అధికార పార్టీలో ముగ్గురు నేతల ప్రయత్నాలు
- ఎమ్మెల్యేల నుంచి సిఫార్సు లేఖల సేకరణ
- 16 నుంచి ప్రారంభం కానున్న ఎన్నికల ప్రక్రియ

బాపట్ల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పదవి కోసం అధికార తెలుగుదేశం పార్టీలో తీవ్ర పోటీ నెలకొన్నది. గతంలో పలుమార్లు ప్రయత్నించి అవకాశం దక్కించుకోలేకపోయిన నాయకులు ఈ దఫా ఎలాగైనా ఆ పదవిని తమకు కేటాయించాలని అధిష్ఠానంపై ఒత్తిడి చేస్తున్నారు. కొందరైతే ఎమ్మెల్యేల వద్ద సిఫార్సు లేఖలు తీసుకుని జిల్లా నీటిపారుదల సర్కిల్ ఆఫీసులో అందజేస్తున్నారు. కేడబ్ల్యూడీ పరిధిలో మంగళగిరి, తెనాలి, పొన్నూరు, ప్రత్తిపాడు, వేమూరు, బాపట్ల, రేపల్లె, చీరాల నియోజకవర్గాలున్నాయి. బాపట్ల, రేపల్లె, చీరాల నియోజకవర్గాలు కాలువలకు శివారు ప్రాంతాలుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రత్తిపాడు, తెనాలి, మంగళగిరి నియోజకవర్గాల నుంచే ప్రాజెక్టు కమిటీకి నాయకుడిని ఎన్నుకోవచ్చన్న అభిప్రాయం తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో వ్యక్తమౌతున్నది. మరో ఎనిమిది రోజుల్లో ఎన్నికల ప్రక్రియ ముగియనుండటంతో ఔత్సాహికులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. ఇదే సమయంలో ఎమ్మెల్యేలు పీసీ ఛైర్మన్ పదవి తమ నియోజకవర్గానికే కావాలని పట్టుబడుతున్నట్లు తెలిసింది. పశ్చిమ డెల్టా పరిధిలో 22 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉన్నాయి. వీటిల్లో కొన్ని కమిటీలు రెండు, మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఉండటంతో తొలుత ఎమ్మెల్యేల మధ్య ఏకాభిప్రాయం కుదరాల్సిన పరిస్థితి ఉన్నది. ఇవి పూర్తి అయితే చివరిగా కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఎన్నిక జరుగుతుంది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పొన్నూరు నియోజకవర్గం నుంచి నంబూరుకు చెందిన సతీష్‌రెడ్డి రెండుసార్లు ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. మూడోసారి ప్రత్తిపాడు నియోజకవర్గం కాకుమాను మండలానికి చెందిన నువ్వుల సునీల్ తీవ్రంగా ప్రయత్నించారు. అయితే అప్పట్లో తెనాలి, వేమూరు ఎమ్మెల్యేలైన ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనందబాబులు కొల్లూరు మండలానికి చెందిన మైనేని మురళీకృష్ణను పీసీ కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికయ్యేలా చేశారు. ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వ హయాంలో సాగునీటి సంఘాల ఎన్నికలే జరగలేదు. ఇప్పుడు ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సాగునీటి సంఘాల ఎన్నికలు ఈ నెల 16 నుంచి నవంబరు 22వ తేదీ మధ్య నిర్వహించాలని నిర్ణయించింది. నీటిపారుదల, రెవెన్యూ శాఖల్లో ఎన్నికల హడావిడి ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పదవులు ఆశిస్తున్న నాయకులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. గతంలో పొన్నూరు, వేమూరు నియోజకవర్గాలకు పీసీ ఛైర్మన్ పదవిని కేటాయించిన దృష్ట్యా ఈ దఫా ఏమి నిర్ణయం తీసుకుంటారోనన్న ఉత్కంఠ నెలకొన్నది.

పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు

- ఎస్పీ తుషార్‌డూడీ

బాపట్ల, అక్టోబరు 11: దసరా వేడుకల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు శుక్రవారం ఎస్పీ తుషార్‌డూడీ తెలిపారు. దసరా ఉత్సవాలు జరిగే ఆలయాలు, నవరాత్రి ఉత్సవాలు జరిగే ప్రాంతాలతో పాటు ఇతర ముఖ్యమైన ప్రదేశాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో నిఘా ఉంచామన్నారు. ప్రజలంతా విజయదశమి వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. విజయాలకు చిహ్నమైన ఈ విజయదశమి అన్నిరంగాల్లోని వారికి విజయం చేకూర్చాలని ఎస్పీ ఆకాంక్షించారు.



చెడుపై మంచి సాధించిన విజయం
ఈ ఎన్నికల్లో మన విజయమే సాక్ష్యం
విజయదశమి ఈ సాంప్రదాయ పండుగ, చెడుపై మంచి సాధించిన ఘన విజయానికి చిహ్నం.
ఈ సంవత్సరం జరిగిన ఎన్నికల్లో కూటమి పార్టీ సాధించిన విజయం, ఈ పండుగకు మరింత
ప్రాముఖ్యత చేకూరుస్తోంది. ప్రజల మద్దతు, నాయకత్వం, మరియు సంకల్పం ఈ విజయానికి
బలమైంది. ఈ విజయవంతమైన దారిలో మనందరం పునః ఆశాజనకంగా ముందుకు సాగుదాం.
దుర్మార్గాలను పారద్రోలుతూ, మంచి మార్గంలో దేశాన్ని నడిపే ప్రయత్నంలో కూటమి పార్టీ
అగ్రగామిగా నిలవడం మనందరికీ గర్వకారణం.
ఈ విజయదశమి అందరికీ మంచి జరగాలి ఆ దుర్గాదేవి కృపా కటాక్షాలు మందందరికీ దక్కాలి.
జిల్లా కలెక్టర్ గారికి, జాయింట్ కలెక్టర్ గారికి,
SP గారికి, ప్రభుత్వ అధికారులకు, ఉద్యోగులకు మరియు
బాపట్ల నియోజకవర్గ ప్రజలందరికీ
దసరా మరియు దీపావళి శుభాకాంక్షలు
వేగేశన నరేంద్ర వర్మ, శాసన సభ్యులు
బాపట్ల నియోజకవర్గం



Bapatla Engineering College
(Autonomous)
Estd: 1981
Sponsored by Bapatla Education Society
BAPATLA ENGINEERING COLLEGE
BAPATLA
1981
WORK IS WORSHIP
ACCREDITED WITH GRADE
A+
NAAC
3.49/4
BAPATLA ENGINEERING COLLEGE
NAAC, NBA accredited, ISO Certified Institution
1 Gbps internet leased line (ILL) with Wifi enabled campus
Futurisitc Research and Practice Centers with Siemens Excellence Lab, Bosch Lab, Robotics Lab with KUKA Robot, DELL Center of Excellence, IOT Lab, CAM Lab and Production Center with CNC Machines. Auto Electronics COE Lab
Center for innovation Incubation and Entrepreneurship (CIIE) is constituted to accelerate the process of Startups & Entrepreneurship Ecosystem in the Campus.
Peaceful and discipline Learning Environment.
Skills honing, co-curricular and extra-curricular activities.
Student Can opt for Honors & Minor Degree
becbapatlaofficial @becbapatlaofficial @BapatlaC www.becbapatla.ac.in
B.TECH.
- Computer Science and Engineering
- CSE with Cyber Security
- CSE with Data Science
- CSE with Artificial Intelligence & Machine Learning
- Civil Engineering
- Electronics & Communication Engineering
- Electrical & Electronics Engineering
- Information Technology
- Mechanical Engineering
M.TECH.
- Computer Science and Engineering
- Civil (Structural Engineering)
- E.C.E. (Communication Engg. & Signal Processing
- E.E.E (Power Systems Engineering)
- Mechanical (CAD/CAM)
M.Sc. / MCA
- M.Sc. (Maths.)
- M.Sc. (Computers)
- M.Sc. (Organic Chemistry)
- M.Sc. (Physics)
- M.Sc. (Analytical Chemistry)
- M.C.A (Master of Computer Application)
DIPLOMA
- Computer Engineering
- Civil Engineering
- Electronics & Communication Engineering
- Electrical & Electronics Engineering
- Mechanical Engineering
TRAINING AND PLACEMENT CELL
50+ RECRUITERS
10 LPA HIGHEST PACKAGE
43 Years of Excellence
NBA CSE, CE, ME & EEE
ISO
UGC AUTONOMOUS
30% Faculty with Ph.D
90% Campus Placements for the A.Y. 2023-24
Ministry of Education recognised Innovation Cell. Complete Internship in 8th semester leading to Jobs
BAPATLA ENGINEERING COLLEGE (AUTONOMOUS)
COURSES OFFERED:
B.Tech: CIVIL, CSE, CSE- Data Science, CSE-Cyber Security, CSE- Artificial Intelligence & Machine Learning, ECE, EEE, EIE, IT, MECH.
M.Tech: CIVIL, CSE, ECE, EEE, MECH.
Diploma: CSE, CIVIL, ECE, EEE, MECH.
MCA, PG in Sciences.
Cell : +91 9440730035
EAPCET CODE: BECB
BAPATLA WOMEN'S ENGINEERING COLLEGE
COURSES OFFERED:
B.Tech: CSE, ECE, ARTIFICIAL INTELLIGENCE & MACHINE LEARNING.
Cell : +91 92474 61678
EAPCET CODE: BWEC
BAPATLA COLLEGE OF PHARMACY
COURSES OFFERED : D. Pharmacy, B. Pharmacy, M.Pharmacy
Cell : +91 94409 38249
EAPCET CODE: BCOP
BAPATLA POLYTECHNIC COLLEGE
COURSES OFFERED : CSE, ECE, EEE, MECH.
Cell : +91 99123 42106
EAPCET CODE: BPBP
Ph : 94407 30035, 94418 68242 | E-mail : bec.principal@becbapatla.ac.in | www.becbapatla.ac.in



300 క్వింటాళ్ల బియ్యం సీజ్

పంగులూరు, అక్టోబరు11: మండలంలోని కశ్యాపురం సమీపంలో రైస్‌మిల్‌లో అక్రమంగా నిల్వ చేసిన 300 క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేశారు. వివరాలలోకి వెళితే.. కశ్యాపురం సమీపంలోని స్వప్న రైస్‌మిల్‌లో శుక్రవారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేశారు. 300 క్వింటాళ్ల బియ్యం అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించారు. శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపినట్లు డీఎస్‌వో విలియమ్స్ తెలిపారు. ల్యాబ్ రిపోర్టు ఆధారంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

మంత్రి గొట్టిపాటి విజయదశమి శుభాకాంక్షలు

అద్దంకి, అక్టోబరు11: అద్దంకి నియోజవర్గ ప్రజలకు విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి విజయమే విజయదశమి అని అన్నారు. విజయదశమిని ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

సిమెంట్ రోడ్లకు రూ. 3.90 కోట్ల నిధులు మంజూరు

బల్లికురవ. అక్టోబరు 11 : మహత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో పెద్ద ఎత్తున సిమెంట్ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి రూ. 3.90 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని ఎంపీడీవో కుసుమకుమారి తెలిపారు. ప్రభుత్వం 14 వ తేదీ నుంచి 20 వరకు అన్నీ గ్రామాలలో పల్లె పండగ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిందని, గ్రామ సభలు ఏర్పాటు చేసి సీసీ రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.













మహిషాసురమర్దనిగా అమ్మవారు

మేదరమెట్ల,అక్టోబరు 11 : దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా దైవాలరావూరులోని ఉమామహేశ్వరీ ఆలయంలో, మేదరమెట్లలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో అమ్మవార్లు శుక్రవారం మహిషాసుర మర్దని దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

లారీని ఢీకొన్న ట్యాంకర్

- డ్రైవర్ మృతి

మేదరమెట్ల, అక్టోబరు 11: జాతీయ రహదారిలో కొరిశపాడు వద్ద ఆగి ఉన్న లారీని ట్యాంకర్ ఢీకొన్న ఘటనలో ట్యాంకర్ డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందాడు. గురువారం అర్ధరాత్రి 12గంటల సమయంలో గుంటూరు వైపు నుంచి చెన్నై వైపు వెళ్తున్న ఖాళీ ఆక్సిజన్ ట్యాంకర్ కొరిశపాడు ప్లైఓవర్ సమీపంలో మరమ్మతుల కోసం ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొంది. ఈ సంఘటనలో బీహార్ రాష్ట్రం పాట్నాకు చెందిన దిలిప్ పాశ్వాన్(43) అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రమాదానికి డ్రైవర్ నిద్రమత్తే కారణమని పోలీసులు భావిస్తున్నారు. ప్రమాదంలో ట్యాంకర్‌లో ఇరుక్కుపోయిన పాశ్వాన్ మృతదేహాన్ని బయటకు తీయడాకిని పోలీసులకు మూడు గంటలకుపైగా సమయం పట్టింది. మేదరమెట్ల ఎస్ఐ షేక్ మహమ్మద్ రఫీ సంఘటన స్థలాన్ని పరిశీలించి రవాణాకు ఆటంకం లేకుండా చేశారు.

దొంగలు బాబోయ్ దొంగలు

- దేవాలయాలే లక్ష్యంగా చోరీలు

పర్చూరు, అక్టోబరు 11: పర్చూరు మండలంలో ఏక కాలంలో అనేక గ్రామాల్లో చోరీలు చోటుచేసుకోవటంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. దేవాలయాలే లక్ష్యంగా దొంగలు చోరీకి పాల్పటం ఇందుకు నిదర్శనం. గురువారం అర్ధరాత్రి మండలంలోని కొత్తపాలెం, బోడవాడ, గ్రామాల్లో ఏక కాలంలో చోరీలు జరిగాయి. కొత్తపాలెం పోలేరమ్మ అమ్మవారి ఆలయ ప్రధాన ద్వారం, హుండీ తాళాలు పగులకొట్టి రూ.40వేల వరకు నగదుతో దొంగలు ఉడాయించినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. గ్రామంలో ఇటీవల అమ్మవారి కొలుపులు నిర్వహించి ఉండటంతో పెద్ద మొత్తంలోనే నగదు చోరీ అయినట్లు సమాచారం. అదేవిధంగా బోడవాడ రామాలయంలో ఏర్పాటు చేసిన హుండీని పగులకొట్టి అందులో ఉన్న నగదును చోరీచేసినట్లు గ్రామస్థులు తెలిపారు. ఇలాంటి సంఘటనలు ఇటీవల ఇంకొల్లు మండలం పావులూరు, ఇడుపులపాడులో చోటుచేసుకోవటం గమనార్హం.

15 వైన్ షాపులకు 445 దరఖాస్తులు

పర్చూరు, అక్టోబరు 11: పర్చూరు ఎక్సైజ్ సబ్‌డివిజన్ పరిధిలోని పర్చూరు, ఇంకొల్లు, మార్టూరు, యద్దనపూడి మండలాలకు సంబంధించి మొత్తం 15 మద్యం షాపుల టెండర్లకు 445 దరఖాస్తులు అందినట్లు ఎక్సైజ్ సీఐ ఎం.భుజంగరావు తెలిపారు.

అద్దంకిలో 23 షాపులకు 345 దరఖాస్తులు

అద్దంకి, అక్టోబరు11: అద్దంకి నియోజకవర్గంలో 23 మద్యం షాపుల ఏర్పాటుకు 345 దరఖాస్తులు అందినట్లు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అద్దంకి సర్కిల్ సీఐ భవాని తెలిపారు. శుక్రవారం రాత్రి 7 గంటలకు సమయం ముగియగా 345 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అద్దంకి టౌన్‌లో 5 షాపులకు 83, మండల పరిధిలో రెండు షాపులకు 17, బల్లికురవ మండలంలో 4షాపులకు 54, సంతమాగులూరు మండలంలో 5 షాపులకు 53, కొరిశపాడు మండలంలో 4 షాపులకు 71, పంగులూరు మండలంలో 3 షాపులకు 67 దరఖాస్తులు అందినట్లు సీఐ భవాని తెలిపారు. పంగులూరు మండలంలోని 102 వ షాపునకు అత్యధికంగా 24 దరఖాస్తులు, 101 వ నెంబరు షాపునకు 22, 100 వ షాపునకు 21 దరఖాస్తులు అందాయి. అత్యల్పంగా అద్దంకి రూరల్ మండలంలోని 86 వ షాపునకు 8, 85 వ షాపునకు 9 దరఖాస్తులు అందాయి.

శ్రీశైలంలో మంత్రుల ప్రత్యేక పూజలు

అద్దంకి, అక్టోబరు11: శ్రీశైలంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్య ప్రసాద్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం రాత్రి పొద్దుపోయిన తరువాత ప్రత్యేక పూజలకు రవికుమార్, అనగాని సత్య ప్రసాద్‌లు హాజరయ్యారు. ప్రత్యేక పూజల అనంతరం వారిని దేవాలయ అధికారులు, పూజారులు సత్కరించి, ఆశీర్వదించారు.



శ్రీశైలంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మంత్రులు గొట్టిపాటి , అనగాని సత్య ప్రసాద్

గంజాయి వినియోగిస్తున్న ఏడుగురి అరెస్ట్

అద్దంకి, అక్టోబరు11: అద్దంకి పట్టణంలో గంజాయి వినియోగిస్తున్న ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు టౌన్ సీఐ కృష్ణయ్య తెలిపారు. ఇటీవల నలుగురు గంజాయి విక్రయదారులు, రవాణాదారులను పోలీసులు అరెస్ట్ చేయగా, వారి నుంచి వచ్చిన సమాచారం మేరకు ఏడుగురు వినియోగదారులను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. వారిలో ఇద్దరు మైనర్లు ఉన్నారన్నారు.

మహిషాసుర మర్దనిగా...

అద్దంకి, అక్టోబరు 11: దసరా ఉత్సవాలలో భాగంగా శుక్రవారంపలు దేవాలయాలలో అమ్మవార్లను మహిషాసుర మర్దని దేవిగా అలంకరించారు. అద్దంకి పట్టణంలోని కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో అమ్మవారిని మహిషాసుర మర్దనిదేవి గా అలంకరించారు. దత్తపాదుకా క్షేత్రంలో చండీ హోమం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. శింగరకొండలోని గాయత్రీ పరమేశ్వరి ఆలయంలో మహంకాళిదేవి అలంకారంలో అలంకరించారు.

త్రిశక్తిపీఠం ప్రథమ వార్షికోత్సవం

పంగులూరు :మండలంలోని రేణంగివరంలో త్రిశక్తిపీఠం ప్రథమ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పీఠంలో కొలువుదీరిన పోలేరమ్మ, గంగమ్మ, నాంచారమ్మ అమ్మవార్లకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా 12వ తేదీ శనివారం తిరునాళ్ల జరుగుతుందని, ఈ సందర్భంగా గ్రామ తెలుగుయువత ఆధ్వర్యంలో 90 అడుగుల విద్యుత్ ప్రభ ఏర్పాటు చేస్తున్నట్లు టీడీపీ నేత బోరెడ్డి ఓబుల్‌రెడ్డి తెలిపారు.

పర్చూరు : పర్చూరులోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి, అద్దంకి నాంచారమ్మ అమ్మవారి దేవస్థానం, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంతోపాటు, చెరుకూరులోని శ్రీ అగస్తేశ్వరస్వామివార్ల ఆలయంలో అమ్మవారిని మహిషాసురమర్దనిగా అలంకరించి ప్రత్యేక పూజాకార్యక్రమాలు చేశారు. కారంచేడులోని శ్రీ వైష్ణవి దుర్గా ఆలయంలో శుక్రవారం అమ్మవారు మహిషాసురమర్దని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

చినగంజాం : స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి మందిరంలోని అమ్మవారిని శుక్రవారం కనకదుర్గాదేవిగా అలంకరించారు. సోపిరాల గ్రామంలోని రామకోటేశ్వర స్వామి ఆలయంలోని లలితా పరమేశ్వరి అమ్మవారు, రైల్వే సెంటర్ భవానీపురంలోని విజయకనకదుర్గాభవాని అమ్మవారు మహిషాసురమర్దినిగా కనువిందుచేశారు.

పంగులూరు: రేణంగివరం గ్రామంలోని పోలేరమ్మతల్లిని మహిషాసురమర్దనిగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ముప్పవరం గ్రామంలోని శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో లక్ష కుంకుమార్చన పూజా కార్యక్రమం శుక్రవారం కన్నుల పండువగా జరిగింది.

వర్షాలకు కూలిన ఓ ఇంటి స్లాబు - తప్పిన ప్రమాదం

చీరాల, అక్టోబరు 11 : మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో భాస్కరరావు అనే టీడీపీ క్రియాశీలక కార్యకర్త ఇంట్లో ఓ గది పైశ్లాబు గురువారం రాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము వరకు కురిసిన వర్షానికి కూలింది. ఆ సమయంలో భాస్కరరావు అతని కుటుంబ సభ్యులు పక్క గదిలో ఉన్నారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈ విషయమై భాస్కరరావు తనకు తగిన సాయం చేయాలని రెవెన్యూ అధికారులకు కలిసి విజ్ఞప్తి చేశారు.

ప్రమాదాలు జరగకుండా భారీగేట్ల ఏర్పాటు

● ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

పర్చూరు, అక్టోబరు 11: పర్చూరు బొమ్మల సెంటర్ కూడలిలోని డ్రైనేజ్ కాలువపై ఏర్పడి గుంత ప్రమాదాలకు నిలయంగా మారింది. గ్రామంలోని వెళ్లే ప్రధాన రహదారి మలుపుతో పాటు, ప్రధాన రహదారిలో గుంత ఉండటంతో తరచూ వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈతరుణంలో ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'రోడ్డు అంచున గుంత' అనే శీర్షిక కథనం ప్రచురితం అయిన నేపథ్యంలో పంచాయతీ అధికారులు స్పందించారు. యుద్ధప్రాతిపదికన గుంత చుట్టూ భారీగేట్లను ఏర్పాటు చేశారు.

కుందేరు ఒడ్డున చెత్త కుప్పల తొలగింపు

● ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

చీరాల, అక్టోబరు 11 : స్థానిక రామానాయుడు పార్కు, కుందేరు మధ్య ఉన్న ఖాళీ స్థలంలో చెత్త కువ్వలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. ఈ నేపథ్యంలో ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఆరోగ్యం కోసం వెళితే ... అనారోగ్యమే ! అన్న శీర్షికన శుక్రవారం ప్రచురితమైన కథనంపై మున్సిపల్ అధికారులు స్పందించారు. మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్ ఆదేశాల మేరకు ఆ ప్రాంత పారిశుధ్య మేస్త్రి పర్యవేక్షణలో శుక్రవారం ఎక్స్‌కవేటర్‌తో అక్కడున్న చెత్త కువ్వలను తొలగించారు. వారం రోజుల్లో ఆ ప్రాంతంలో కంచె కూడా ఏర్పాటు చేస్తామని కమిషనర్ తెలిపారు. అందుకు ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు.



రామానాయుడు పార్కు కుందేరు మధ్య ఉన్న చెత్తను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

Printed and published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Private Limited., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey Nos : 206/2 206/3, Chirala Road, Throvagunta (Village), Ongole Rural (Mandal)-523262. Editor: K.Srinivas, Ph.Nos.246660, 246661, RNI No. APTEL/2004/12966. Managing Director : Vemuri Radha Krishna Founder: K.L.N. Prasad

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
విజయ దశమి శుభాకాంక్షలు
ANDHRAJYOTHI


రాజరాజేశ్వరి ఆలయం ముందు భక్తజనం

శనివారం | 12-10-2024 | పేజీలు: 8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 21 సంచిక (Issue) : 194 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: ఉ. 9.15 -10.47; దుర్ముహూర్తం: ఉ. 6.11-7.44; అమృతఘడియలు: రా. 6.28-8.00; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51 | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

Nellore | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru


రావణాసుర విగ్రహంలో నుంచి పేలుతున్న బాణాసంచా, విల్లు ఎక్కుపెట్టిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి


నెల్లూరు : మహిషాసురమర్దినిగా రాజరాజేశ్వరి


నెల్లూరు : గజలక్ష్మిగా కన్యకాపరమేశ్వరి


నెల్లూరు : మహిషాసురమర్దినిగా ఇరగాళమ్మ


నెల్లూరు రూరల్ : వేదగిరిలో ధనలక్ష్మిగా ఆదిలక్ష్మి అమ్మవారు


బుచ్చిరెడ్డిపాళెం : జొన్నవాడలో మహిషాసురమర్దినిగా కామాక్షితాయి


రాపూరు : పెంచలకోనలో ధనలక్ష్మిగా ఆదిలక్ష్మి



జయీభవ.. విజయీ భవ!

నేడు విజయదశమి • వివిధ అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవార్లు • భక్తులతో ఆలయాలు కిటకిట


రాజరాజేశ్వరి ఆలయంలో నృత్యం చేస్తున్న యువతులు

నెల్లూరు (సాంస్కృతికం) : దేశంలో విభిన్నమైన ప్రజలు, ఆచారాలు ఉన్నా దసరా పర్వదినాన్ని మాత్రం అందరూ కలిసి జరుపుకుంటారు. ఈ రోజు ఏ పని ప్రారంభించినా విజయం చేకూరుతుందని విశ్వసిస్తారు. అశ్వినీ మాసంలో మొదటి 9 రోజులను దేవీ శరన్నవరాత్రుల పేరుతో రోజుకో రూపంలో అమ్మవారిని కొలుస్తారు. దసరా పండుగ జరుపుకోవడానికి ఎన్నో పురాణ గాథలు, చరిత్ర ఉన్నాయి. విజయ దశమినే దసరా అని కూడా అంటారు. దుర్గాదేవి మహిషాసురుడితో 9 రాత్రులు యుద్ధం చేసి చివరకు వధించింది. ఈ సందర్భంగా పదవరోజు ప్రజలంతా పండుగను జరుపుకున్నారు. అదే విజయదశమి. అలాగే పాండవుల అజ్ఞాతవాసంలో తమ ఆయుధాలను శమీ వృక్షం (జమ్మి చెట్టు) పైనే దాచిపెట్టారు. ఆ సమయంలో విరాటుడి కొలువలో ఉన్న పాండవులు ఏడాది అజ్ఞాతవాసం పూర్తి కాగానే ఆ వృక్షాన్ని ప్రార్థించి తిరిగి ఆయుధాలను పొందుతారు. శమీ వృక్ష రూపంలో అపరాజితా దేవి ఆశీస్సులు పొంది కౌరవులపై విజయం సాధిస్తారు. రాముడు విజయదశమి నాడే అపరాజితా దేవిని పూజించి రావణుడిని సంహరించారు. శమీ పూజ దశమి రోజు ఎంతో ప్రత్యేకమైనది. నవరాత్రుల సమయంలో అమ్మవారు 9 రోజులపాటు రోజుకో రూపంలో దర్శనమిస్తారు. ఈ తొమ్మిది రోజులు రకరకాల నైవేద్యాలు అమ్మవారికి సమర్పిస్తారు విజయదశమి పండుగ, సంప్రదాయాలను కాపాడటానికి, ఆధ్యాత్మికతను పునరుద్ధరించడానికి, సమాజానికి సానుకూలతను అందించడంలో ముఖ్య ప్రాతను పోషిస్తుంది. జిల్లావ్యాప్తంగా అన్ని ఆలయాల్లో విజయదశమి పర్వదినం సందర్భంగా భారీ ఏర్పాట్లు జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవార్లకు శనివారం రాత్రి వైభవంగా నగరోత్సవాలు జరగనున్నాయి.

• కనువిందుగా రావణ సంహారం

నగరంలో శుక్రవారం రాత్రి రావణాసుర వధ కార్యక్రమం కనువిందు చేసింది. కరెంటాఫీసు వద్ద ఉన్న రాజరాజేశ్వరి ఆలయ సమీపంలో ట్రంకురోడ్డుపై జరిగిన ఈ వేడుకను వీక్షించేందుకు అశేష ప్రజానీకం తరలివచ్చింది. జై శ్రీరామ్.. జైజై శ్రీరామ్ నామస్మరణలు మారుమోగాయి. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సోదరులు, ఆయన మిత్రబృందం నిర్వహించింది. రావణ వధకు విల్లును కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి భక్తుల మధ్యలో ఊరేగింపుగా తీసుకువచ్చి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి అందించారు. అనంతరం జై శ్రీరామ్ నినాదంతో రావణ విగ్రహాన్ని దహన కార్యక్రమం ప్రారంభించారు. దాదాపు 10నిమిషాలపాటు విగ్రహంలో పొందుపరిచిన బాణాసంచా పేలుళ్లు కనువిందు చేశారు. డ్రోన్‌ల ద్వారా 27 పుణ్య నదులు జలాలను భక్తులపై సంప్రోక్షణ చేశారు. వచ్చే ఏడాది రావణ వధ వీఆర్సీ మైదానంలో ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ప్రకటించారు.

• భగ్గుమన్న ధరలు

జిల్లాలో నిత్యావసర సరుకులతోపాటు పండ్లు, బొరుగులు, బెల్లం తదితర పూజా సామగ్రి ధరలు ఆకాశాన్ని అంటాయి. గుమ్మడికాయ ధర రూ.100 నుంచి 500 వరకు పలికింది. అరటి పిలకలు జత రూ.40, బొరుగులు కేజీ రూ.200, బెల్లం రూ.80, కిలో పూలు రూ.400 నుంచి 600 దాకా పలికింది. అలాగే పండ్ల ధరలు కూడా భగ్గుమన్నాయి. నిత్యావసర సరుకులు ధరలు రూ.10 నుంచి 20 వరకు పెరిగాయి. అయినా విజయాలకు నెలవైన విజయదశమి పండుగను ఉన్నంతలో తృప్తిగా జరుపుకునేందుకు ప్రజలు భారీగా కొనుగోలు చేస్తున్నారు.


పుణ్య నదులు జలాలను భక్తులపై చల్లుతున్న డ్రోన్



నెల్లూరు నగరంలో పూజాసామగ్రి కొనుగోలు చేస్తున్న ప్రజలు


సంగం : మహిషాసురమర్దినిగా కామాక్షిదేవి

చివరి రోజు వెల్లువలా!

- 'మద్యం' టెండర్ల ప్రక్రియ పూర్తి
- 182 షాపులకు 3900లకు మించి..
- ఒక్కో షాపునకు సుమారు 23
- ప్రభుత్వానికి రూ.78 కోట్లకుపైగా ఆదాయం

నెల్లూరు (క్రైం), అక్టోబరు 11: ప్రైవేటు మద్యం దుకాణాల ఏర్పాటుకు ప్రధాన ఘట్టం ముగిసింది. జిల్లావ్యాప్తంగా 182 దుకాణాలకు 3900లకుపైగా దరఖాస్తులు అందాయి. ఆఫ్‌లైన్ లో శుక్రవారం సాయంత్రం 7 గంటల వరకుకు దరఖాస్తులు స్వీకరించడాన్ని అధికారులు నిలిపి వేశారు. అయితే ఆన్‌లైన్‌లో 7గంటల్లోపు ఎంట్రీ అయిన వ్యాపారులు అర్ధరాత్రి 12 గంటల వరకు దరఖాస్తులు దాఖలు చేశారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తే ఒక్కో షాపునకు సుమారు 23 దరఖాస్తులు దాఖలయ్యాయి. వీటి ద్వారా ప్రభు త్వానికి రూ.78 కోట్లకుపైగా ఆదాయం వచ్చింది. ఈ నెల 10వ తేదీ రాత్రికి 2,807 దరఖాస్తులు అందగా చివరి రోజు శుక్రవారం వెయ్యికిపైగా దరఖాస్తులు అందాయి. నెల్లూరులో ఒక్కో షాపునకు 20 నుంచి 30లోపు దరఖాస్తులు అందాయి.

• చివరి 4 రోజులు వేలల్లో...

ప్రైవేటు మద్యం దుకాణాలకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 1వ తేదీ నోటిఫికేషన్ విడుదల చేయగా 8వ తేదీ వరకు 182 షాపులకు వందల్లోనే దరఖాస్తులు అందాయి. అధికార పార్టీ నేతల కనుసైగల్లో షాపులకు దరఖాస్తులు తక్కువగా దాఖలు అవుతున్నాయని ఆంధ్రజ్యోతి వరుస కథనాలు ప్రచురించింది. దీంతో మంత్రులు, నాయకులు జోక్యం ఉండకూడదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గట్టిగా చెప్పడంతో అప్పటి నుంచి దరఖాస్తుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. ఈ నెల 8 నుంచి 11వ తేదీ లోపు 3వేలకుపైగా దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ.78 కోట్లకు పైగా ఆదాయం వచ్చింది. ఈ నెల 12, 13 తేదీల్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు దర ఖాస్తుల పరిశీలన చేసి 14వ తేది ఉదయం నగరం లోని కస్తూర్బా కళాక్షేత్రంలో లాటరీ విధానంలో వ్యాపారులకు లైసెన్సులు అందిస్తారు. 16 నుంచి వ్యాపారులు షాపులను ప్రారంభించుకోవచ్చు.

• లింగసముద్రంలో అత్యధికం

మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునేం దుకు వీలుగా షాపుల వారీగా నెంబర్లు కేటాయిం చారు. నెల్లూరు కార్పొరేషన్‌లో 30 షాపులకు ఎస్‌ఎల్‌ఆర్/1 నుంచి 30 వరకు నెంబర్లు కేటా యించారు. జిల్లావ్యాప్తంగా ఎస్‌ఎల్‌ఆర్/1 నుంచి ఎస్‌ఎల్‌ఆర్/182 వరకు నెంబర్లు కేటాయించారు. అత్యధికంగా లింగసముద్రం మండల పరిధిలోని 175వ నెంబరు షాపునకు 38, 176 షాపునకు 34, సైదాపురం మండల పరిధిలోని 162 షాపునకు 36, కలు వాయి మండలంలోని 144 షాపునకు 36, చేజర్ల మండలంలోని 155 షాపునకు 35 అత్యధికంగా దరఖాస్తులు అందాయి. ఆత్మ కూరు రూరల్‌లో 140, 141 షాపులకు 9 చొప్పున, కొండాపు రంలోని 116 షాపునకు 9, 117 షాపుకు 11, అల్లూరు రూరల్ పరిధిలో 64, 65 షాపులకు 11 చొప్పున, వలేటివారిపాలెంలోని 181, 182 షాపులకు 11 చొప్పున, ఉదయగిరి మండలంలోని 95 షాపుకు 11 అత్యల్పంగా దరఖాస్తులు అందాయి. బుచ్చి సర్కిల్ పరిధిలో 14 షాపులకు 258 దరఖాస్తులు అందాయి.

కావలి

కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి



Before the Honourable Deputy Registrar of Chits (O/o District Registar), At Kadapa

Dispute No. DRK/CF No.206/2023

Between

M/s. Shriram Raghavendra Chits Pvt. Ltd., Kadapa Branch ... Disputant

Vs

Shaik Babavalli and Others ... Opponents

Opponent No. OP2కు నోటీసు

Opponent No.2 :- Mr. Shaik Mahammad Vali S/o Shaik Chinna Masthan, aged about 30 years, is working as Sales Manager, SBI Life Insurance Nellore, SPSR Nellore District and is Residing at Mixed Colony, Jammalapalem, Nellore, SPSR Nellore District, Andhra Pradesh.

డిస్పూటెంట్ డిస్పూట్ బాకీ మొత్తం **రూ.8,93,780/-లు** రాబట్టుకొనుటకు గాను మీపై దాఖలు చేసిన డిస్పూట్ లో అపోనెంటు **OP2** అయిన మీరు **6/11/2024వ తేదిన** హాజరగుటకుగాను వాయిదా వున్నది. పై దినము 11.00 గం.లకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o. ది డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, బుద్ధ టౌన్‌షిప్ దగ్గర, కడప వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.

(By order of)

The Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator.
Dist. Registrar and Stamps Department,
Near Budda Township, Kadapa.













ముగిసిన మద్యం దరఖాస్తుల గడువు

171 దుకాణాలకు 3416 దరఖాస్తులు

దరఖాస్తుల ద్వార రూ.68.60 కోట్లు

లైసెన్సీ ఫీజు ద్వారా రూ.106 కోట్లు ఆదాయం

ఒంగోలు(క్రైం), అక్టోబరు 11: మద్యం దరఖాస్తులు గడువు ముగిసింది. అయితే ఎక్సైజ్ అధికారులు ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రాలేదు. జిల్లాలో మొత్తం మద్యం దుకాణాలు 171 కాగా అందుకు సంబంధించి 3,416 వరకు దరఖాస్తులు వచ్చాయి. అధికారులు మాత్రం 5వేల పైచిలుకు వస్తాయని అంచనా వేశారు. దరఖాస్తుల ద్వారా రూ.68కోట్లు ఆదాయం రాగా, లైసెన్సీ ఫీజు ద్వారా రూ.106 కోట్లు ఆదాయం రానుంది. తొలుత ఈనెల 8 వరకు మందకొడిగా దరఖాస్తులు రాగా 9 తేదీ తుదిగడువు అని ప్రకటించారు. అయితే గడువు 11 వరకు పొడిగించారు. ఈ మేరకు ఈనెల 8కి 1,296, 9తేదీకి 2,168, 10తేదీన 2,510, తుదిగడువు అయిన 11తేదీకి 3,416 వచ్చాయి. ఎక్కువ మంది 2017లో మద్యం దుకాణాలు నిర్వహించిన వారు దరఖాస్తులు వేశారు. రాష్ట్రంలో ప్రకాశం జిల్లా దరఖాస్తుల ర్యాంకింగ్‌లో 12 స్థానంలో ఉంది. తుదిగడువు శుక్రవారం


దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎక్సైజ్ అధికారులు

7 గంటల కావడంతో ఒంగోలు ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో ఆఫ్‌లైన్ ద్వారా చేపట్టిన దరఖాస్తు ప్రక్రియను ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగరాజు పరిశీలించారు. దరఖాస్తుదారులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు.

సర్కిల్ వారీగా వచ్చిన దరఖాస్తుల వివరాలు

ఒంగోలు 34 దుకాణాలకు 590, చీమకుర్తి 16కి 351, సింగరాయకొండ 14కి 385, పొదిలి 16కి 291, దర్శి 23కి 375, మార్కాపురం 13కి 320, కనిగిరి 19కి 387, గిద్దలూరు 13కి 231, కంభం 10కి 239, యర్రగొండపాలెం 13కి 247 దరఖాస్తులు వచ్చాయి. రాత్రి 7 గంటల వరకు ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తులు గడువు అయినప్పటికీ ఆయా సర్కిల్ కార్యలయాలకు వచ్చిన వారు 8 గంటల వరకు వేశారు. అయితే ఆన్‌లైన్‌లో రాత్రి 12 గంటల వరకు వెబ్‌సైట్ అందుబాటులో ఉండటంతో కొంతమంది అటు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.



జయహో దుర్గాభవానీ!

వైభవంగా దసరా సంబరం

కనులపండువగా కళారాల ఉత్సవం

ఒంగోలు(కల్చరల్), అక్టోబరు 11 : దసరా నవరాత్రి ఉత్సవాలను జిల్లావాసులు ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఒంగోలు నగరానికి అమ్మవారి కళారాల ఊరేగింపుతో పండుగ కళ వచ్చింది. దేశంలో కోల్‌కత్తా తర్వాత ఈ విధమైన ఊరేగింపు నగరంలోనే జరుగుతుంది. దాదాపు వందేళ్లుగా ఈ ఆచారం నడుస్తోంది. ఇక ఈ సంవత్సరం గురువారం రాత్రి మూడు కళారాలు, శుక్రవారం రాత్రి మూడు కళారాల ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం రాత్రి పార్వతీదేవి, నరసింహస్వామి, గాయత్రి అమ్మవారి కళాకారాల ఊరేగింపు జరగ్గా శుక్రవారం రాత్రి మహిషాసుర మర్ధనీ, పోలేరమ్మ తదితర కళారాల ఊరేగింపు శనివారం ఉదయం వరకు కొనసాగింది. అనంతరం కళారాలు స్థానిక మస్తాన్‌దర్గా సెంటర్‌కు చేరుకోగా వందలాదిమంది ప్రజలు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. అదే విధంగా కళాకారుల వేషధారణలు, నృత్యాల ప్రజలను అలరించాయి.

మహిషాసురమర్దినిగా వల్లూరమ్మ



వల్లూరు (టంగుటూరు), అక్టోబరు 11 : మండలంలోని వల్లూరమ్మ దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వల్లూరమ్మకు నిత్యం అభిషేకాలు, కుంకుమార్చనలు చేస్తున్నారు. 9వ రోజైన శుక్రవారం అమ్మవారు శ్రీమహిషాసురమర్దిని అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు.

సింగరాయకొండలో..

సింగరాయకొండ : సింగరాయకొండ పంచాయతీ పరిధి కందుకూరు రోడ్డు సమీపంలోని జాలమ్మతల్లి దేవస్థానంలో దేవీనవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. తొమ్మిదోరోజైన శుక్రవారం జాలమ్మ తల్లి మహిషాసురమర్దినీదేవిగా దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దాసరి యానాదిరావు పాల్గొన్నారు.

ముగిసిన అవగాహన కార్యక్రమాలు

ఒంగోలు(విద్య), అక్టోబరు 11: రాష్ట్రంలో హెచ్ఐవీని జీరో స్థాయికి తీసుకెళ్ళి 2030 నాటికి ఒక్క కేసు నమోదు కాకుండా ఉండాలన్న లక్ష్యంతో ఏపీ ఎయిడ్స్‌నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఎనిమిది వారాల పాటు నిర్వహించిన ప్రజాచైతన్య అవగాహన కార్యక్రమాలు శుక్రవారంతో ముగిశాయి. హెచ్ఐవీ సంక్రమించే మార్గాలు, నివారణ చర్యలు, అపోహలు తదితర అంశాలపై పాఠశాలలు, కళాశాలలు, ఇతర సంస్థల్లో అవగాహన సదస్సులు మీకు తెలుసా పేరుతో నిర్వహించారు. జిల్లాలో 163 కార్యక్రమాలను నిర్వహించినట్లు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బీవీ.సాగర్ తెలిపారు. ఒంగోలులోని హెల్ప్ సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఎనిమిది వారాల పాటు నిర్వహించిన కార్యక్రమాల నివేదికను విడుదల చేశారు.

ఉత్సాహంగా టేబుల్ టెన్నిస్ పోటీలు


పోటీలను ప్రారంభిస్తున్న జనార్దన్

ఒంగోలు(కార్పొరేషన్), అక్టోబరు 11: ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ టోర్నమెంట్ పోటీలను ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ శుక్రవారం ప్రారంభించారు. స్థానిక మినీ స్టేడియంలో ఏడీటీటీఏ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరిగే ఈ పోటీలను ప్రారంభించిన దామచర్ల మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు గెలుపు, ఓటమిలను సమానంగా స్వీకరించాలన్నారు. రాష్ట్రస్థాయి పోటీలు నగరంలో నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. ఈ పోటీలలో సుమారు 360మంది క్రీడాకారులు హాజరయ్యారు. కార్యక్రమంలో పలువురు కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

వరద బాధితులకు రూ.8.81లక్షల విరాళం


లోకేష్‌కు చెక్కు అందజేస్తున్నజనార్దన్

ఒంగోలు(కార్పొరేషన్), అక్టోబరు 11 : విజయవాడ వరదబాధితులకు ఒంగోలులోని పలువురు అందజేసిన రూ.8,81,748ల విరాళం చెక్కును ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ శుక్రవారం మంత్రి నారా లోకేష్ అందజేశారు. రవీంద్రభారతి స్కూలు విద్యార్థులు సేకరించిన రూ.1.25లక్షలు, పోతినేని వెంకట్రావు రూ.25వేలు, అయ్యప్ప సేవా సంఘం రూ.1లక్ష, ఆర్ఎంపీ డాక్టర్లు అందించిన రూ.25,116, కమ్మగ్లోబల్ ఫెడరేషన్ రూ.1లక్ష, గురజాల హనుమంతరావు, రూ.1,25,116, జిల్లా డ్రగ్స్ డీలర్స్ అసోసియేషన్ రూ.2లక్షలు, మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు, రూ.1.7లక్షలు, జి.కోటేశ్వరరావు రూ.11,516లను ఎమ్మెల్యే దామచర్ల మంత్రికి అందజేశారు.

బియ్యం స్టాక్ లేవ్.. ఐదు కిలోలు తీసుకోండి !

- **లేదంటే వేలిముద్రలు వేయండి.. వచ్చే నెలలో ఇస్తాం**
- **ఒంగోలులోని శివారు కాలనీల్లో పరిస్థితి ఇదీ..**

ఒంగోలు(కలెక్టరేట్), అక్టోబరు 11: "రేషన్ బియ్యం స్టాక్ లేదు. మాకు తక్కువగా వచ్చాయి. కావాలంటే ఐదు కిలోలు ఇస్తాం. వేలిముద్రలు వేయండి..కావాలంటే వచ్చేనెలలో చూసుకుందాం. అవి కూడా వద్దంటే వేలిముద్రలు మాత్రం వేయండి. ఇక మేమే చెప్పేది ఏమి లేదు.." అంటూ కార్డుదారులకు రేషన్‌డీలర్లకు చెప్తున్న మాటలు. జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరం శివారుకాలనీల్లో డీలర్లు వ్యవహరిస్తున్న తీరు ఈ విధంగా ఉంది. రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక నిత్యావసర సరుకులను పేదలకు అందించేందుకు ఒక వైపు కసరత్తు చేస్తుంటే మరో వైపు స్థానికంగా డీలర్లు అనుసరిస్తున్న విధానాలు అనుమానాస్పదంగా ఉంటున్నాయి. రేషన్ షాపు పరిధిలో ఎన్ని కార్డులు ఉంటే వాటి ప్రకారం ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున బియ్యం ఇస్తే వాటిని పంపిణీ చేసేందుకు సుముఖత వ్యక్తం చేయడం లేదు. బహిరంగ మార్కెట్లో రేషన్ బియ్యానికి మరింత డిమాండ్ పెరగడంతో ఆదాయ వనరుగా మార్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇప్పటికే బహిరంగ మార్కెట్లో కిలో బియ్యం రూ.60కి పైగా ఉండగా శివారుకాలనీల్లో ఎక్కువ మంది రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. సాధారణంగా ఒక డీలర్ పరిధిలో 500 కార్డులు ఉంటే అందులో వందమంది కార్డుదారులు మాత్రమే ప్రతినెలా తీసుకుంటుంటారు. మిగిలిన కొద్దిమంది ఐదుకిలోలు తీసుకుంటారు. మిగిలిన బియ్యాన్ని ఆ రేషన్ షాపుల వద్దనే వదిలేస్తారు. అయితే ఈ సారి ఆ బియ్యాన్ని అడిగిన వారికి కూడా ఇచ్చేందుకు వెనుకాడుతున్నారు. గతంలో రేషన్ బియ్యాన్ని బహిరంగ మార్కెట్లో రూ.16నుంచి రూ.17 ఉండగా ప్రస్తుతం కిలో రూ.20లకు కొనుగోలు చేస్తున్నారు. ఒక్కొక్క కిలోకు రూ.10 చొప్పున ఆదాయం వస్తుండటంతో డీలర్లు బియ్యాన్ని కార్డుదారులకు ఇవ్వడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని బియ్యం పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కార్డుదారులు కోరుతున్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ఒంగోలు(విద్య), అక్టోబరు 11: రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంట్రాక్టు అధ్యాపకుల రాష్ట్ర జేఏసీ నాయకులు శుక్రవారం విజయవాడలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ దృష్ట్యా ఆగిపోయిన కాంట్రాక్టు అధ్యాపకుల రెగ్యులరైజేషన్‌ను వెంటనే చేపట్టాలని, వారి సర్వీసులను క్రమబద్దీకరించాలని, ప్రతిపాదించిన 250 ఒకేషనల్ జూనియర్ లెక్చరర్ల ఉద్యోగోన్నతల విషయంలో కాంట్రాక్టు అధ్యాపకులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. సర్వీసును 62 ఏళ్ళకు కొనసాగించాలని, కాంట్రాక్టు అధ్యాపకులకు 2018లో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం సంవత్సరంలో 12 నెలల వేతనాలు చెల్లించాలని మంత్రిని కోరారు. జేఏసీ రాష్ట్ర చైర్మన్ కుమ్మరకుంట సురేష్, కో చైర్మన్ కల్లూరి శ్రీనివాస్, పి.ప్రభుదాస్, బి.వీరయ్య పాల్గొన్నారు.

కిలో పొగాకు సగటు ధర రూ.270

కొండపి, అక్టోబరు 11 : కొండపి వేలం కేంద్రంలో పొగాకు, చూర, ముక్క, పండుగుల్ల కొనుగోళ్లు శుక్రవారంతో ముగిశాయి. ఈ సీజన్‌లో కిలోకు సరాసరి ధర రూ.270 లభించినట్లు వేలం కేంద్రం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు. మొత్తం 17.29 మిలియన్ కిలోల పొగాకును రూ.457కోట్లకు 50 కంపెనీలు కొనుగోలు చేశాయన్నారు. మొత్తం 154 రోజులు వేలం కొనసాగిందన్నారు. గడచిన సీజన్‌తో పోలిస్తే ఈ సీజన్‌లో రైతులకు కిలోకు రూ.52 అదనంగా సరాసరి ధర లభించిందని పేర్కొన్నారు. వేలం కేంద్రంలో రైతులు పండు గుల్ల, చూర, ముక్క 4,962 బేళ్ల విక్రయించగా కిలోకి గరిష్ఠ ధర రూ.199 లభించింది. కనిష్ఠ ధర రూ.30 దక్కింది.

రబీ సాగుకు ఊతం

జిల్లావ్యాప్తంగా వర్షం

పలుచోట్ల భారీగానే జల్లులు

ఖరీఫ్ పైర్లకు ఉపయుక్తం

ఊపందుకోనున్న రబీ


వర్షం ధాటికి మార్కాపురం సమీపంలో పొంగిన వాగు

ఒంగోలు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రబీ సాగు ఊపందుకోనుంది. తాజాగా కురిసిన వర్షాలు అందుకు ఉపకరించనున్నాయి. జిల్లాలో సాధారణ వార్షిక వర్షపాతం 777.9 మి.మీ కాగా ఒక్క అక్టోబరులోనే అందులో ఇంచుమించు 26శాతానికిపైగా కురుస్తుంది. అలా అక్టోబరులో 205 మి.మీ సాధారణ వర్షపాతం కాగా గడిచిన రెండు రోజుల్లో సుమారు 26.10 మి.మీ నమోదైంది. పలు మండలాల్లో ఒక మోస్తరు నుంచి భారీవర్షమే కురిసింది. శుక్రవారం ఉదయానికి గడిచిన 24 గంటల్లో జిల్లాలో సగటున 18.40 మి.మీ వర్షపాతం నమోదు కాగా గరిష్ఠంగా ఒంగోలులో 45.2 మి.మీ కురిసింది. అలాగే పుల్లలచెరువు మండలంలో 41.8, నాగులుప్పలపాడులో 41.4, తాళ్లూరులో 38.2, టంగుటూరులో 36.4, దొనకొండలో 31.0, కనిగిరిలో 30.60 మి.మీ. నమోదు కాగా మరో 15 మండలాల్లో 15 నుంచి 30 మి.మీ మేర కురిసింది. అంతేకాక తెరలు, తెరలుగా ఈ జల్లులు పడుతున్నాయి. అలా వర్షం కురవడం సాగుకు లాభించనుంది. జిల్లాలో దాదాపు లక్షా 60వేల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో కంది, పత్తి, మిర్చి, వరి ఇతరత్రా ఖరీఫ్‌లో వేసిన పైర్లు పొలంలో ఉన్నాయి. వాటికి తాజా వర్షం బాగా ఉపకరించనుంది.

ఊపందుకోనున్న నాట్లు

ఈ నెల ఆరంభం నుంచి రబీ సీజ్ ప్రారంభం కాగా ఈ వర్షాలతో ఆ పంటల సాగు ఊపందుకోనుంది. జిల్లాలో రబీ సీజన్‌లో లక్షా 61వేల హెక్టార్లలో వివిధ రకాల పంటలు సాగవుతాయి. ప్రధానంగా పొగాకు, శనగ, వరి, మిర్చి, మొక్కజొన్న, మినుము, అలసంద వంటి వాటిని సాగు చేస్తారు. ప్రస్తుత వర్షాలతో పశ్చిమ ప్రాంతంలో పొగాకు, మిర్చి నాట్లు ఊపందుకోనుండగా బోర్లు, బావులు కింద వరినాట్లు ముమ్మరం అవుతాయి. అలాగే సాగర్ ఆయకట్టులో ఇప్పటికే నారు పెరిగి ఉన్న ప్రాంతంలో వరి నాట్లు వేయనున్నారు. ఇక తూర్పు ప్రాంతంలో అధికంగా సాగు చేసే పొగాకు, శనగ, మిర్చిల సాగుకు వీలుగా దుక్కులు దున్నకం పనులు రైతులు చేపట్టనున్నారు. మినుము, అలసంద మెట్ట భూముల్లో ఇతర పైర్లను వేయనున్నారు. మొత్తంగా తాజా వర్షాలు రబీ సాగుకు ఊతం ఇవ్వనున్నాయి.

జిల్లాలో 18.4 మి.మీ వర్షపాతం

ఒంగోలు(కలెక్టరేట్), అక్టోబరు 11: జిల్లాలోని పలు మండలాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. శుక్రవారం ఉదయానికి గడిచిన 24గంటల్లో 18.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. అత్యధికంగా ఒంగోలులో 45.2 మి.మీ నమోదు కాగా అత్యల్పంగా కంభం మండలంలో 2.4 మి.మీ కురిసింది. ఇక పుల్లలచెరువు మండలంలో 41.8, నాగులుప్పలపాడు 40.4, తాళ్లూరు 38.2, మద్దిపాడు 37.2, టంగుటూరు 36.4, దొనకొండ 31.0, కనిగిరి 30.6, యర్రగొండపాలెం 28.0, సంతనూతలపాడు 26.6, త్రిపురాంతకం 25.2, మార్కాపురం 24.6, కొనకనమిట్ల 24.2, హనుమంతునిపాడు 24.0, చీమకుర్తి 22.4, ముండ్లమూరు 20.2, తర్లుబాడు 20.2, మద్దిపాడు 18.0, పెద్దారవీడు 16.8, సింగరాయకొండ 16.0, దోర్నాల 14.8, పొదిలి 14.6, కొత్తపట్నం 12.6, గిద్దలూరు 12.6, రాచర్ల 11.2 మి.మీ వర్షపాతం నమోదు కాగా ఇతర మండలాల్లో తేలికపాటి వర్షం కురిసింది.

ఆగని అక్రమ దందా

అక్రమంగా తరలిస్తున్న రెండు కంటైనర్లు పట్టివేత

సూత్రధారి ఓ కార్పొరేటర్ కుమారుడు

ఒంగోలు(క్రైం), అక్టోబరు 11 : గ్రానైట్ అక్రమ దందా కొనసాగుతోంది. ఇటీవల కలెక్టర్ హైలెవల్ కమిటీ వేసి అక్రమ దందాకు ముకుతాడు వేయాలని ఆదేశాలు ఇచ్చారు. అయినా గ్రానైట్, గ్రావెల్ అక్రమ రవాణా ఆగడం లేదు. చీమకుర్తి మండలం రామతీర్థం నుంచి కంటైనర్ లారీలు తరలివెళుతున్నాయి. గ్రానైట్ లారీలను అక్రమంగా తరలించేందుకు ఓ ముఠా ఇంకా పనిచేస్తోంది. ఆ ముఠా కనుసన్నల్లోనే వాటిని తరలిస్తున్నారు. ఒంగోలులోని ఓ కార్పొరేటర్ కుమారుడు సూత్రధారిగా వ్యహరిస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఈ నెల 8వతేదీ అర్ధరాత్రి సంతనూతలపాడు, పేర్నమిట్ట మధ్యలో రెండు గ్రానైట్ కంటైనర్లు, రెండు కంకర లారీలు బిల్లులు లేకుండా వెళ్తుండగా ఒంగోలు రూరల్ సీఐ ఎన్.శ్రీకాంత్‌బాబు తనిఖీ చేసి సీజ్ చేశారు. అధికారులు పట్టుకోగానే అక్కడ యజమానులు మారిపోతున్న పరిస్థితి. గుర్తుతెలియని వారిని రంగంలోకి దింపి మైనింగ్‌కు చెల్లించాల్సిన రాయల్టీ చెల్లించి లారీలను తీసుకెళుతున్నారు. ముఠా వెనక చక్రం తిప్పే పెద్దలు మాత్రం ఉన్నతాధికారుల వద్ద పైరవీలు చేసి తక్కువ జరిమానాలు వేయిస్తున్నారని తెలుస్తోంది.

అక్రమ రవాణాకు అడ్డదారులు

మైనింగ్ అధికారులు హడావుడిగా రెండు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. అక్రమ దందాను అడ్డుకట్ట వేసేందుకు సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట, పొదిలి మండలం ఉప్పలపాడు వద్ద చెక్‌పోస్టులను రెండురోజుల క్రితం ఏర్పాటు చేశారు. అయినా సరే సదరు ముఠా అడ్డదారుల నుంచి గ్రానైట్‌ను అక్రమంగా తరలిస్తున్నారు. చీమకుర్తి నుంచి పాటిమీదపాలెం, పల్లామల్లి, నేకునంబాదు, దొడ్డవరం నుంచి పంపేస్తున్నారు. ఇలా పొదిలివైపు కూడా చీమకుర్తి నుంచి ఇతర మార్గాల ద్వారా అక్రమ రవాణా చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రిపూట ఈ వ్యవహారం నడుస్తోంది. దసర పండుగ సందర్భంగా సెలవులు కావడంతో గురువారం రాత్రి నుంచే అక్రమార్కులు వేగం పెంచారు.


లారీలు ఇవే...

రెండు కంటైనర్లు, గ్రావెల్ లారీలు సీజ్ : సీఐ శ్రీకాంత్

ఎలాంటి బిల్లులు లేకుండా గ్రానైట్ స్లాబ్‌లు తరలిస్తున్న రెండు కంటైనర్లు, రెండు కంకరు లారీలను సీజ్ చేశాం. సంతనూతలపాడు-పేర్నమిట్ట మధ్యలో ఈ లారీలను సీజ్ చేశాం. మైనింగ్ అధికారులకు రాశాం. రాయల్టీ చెల్లించి కంకరు లారీలను తీసుకెళ్లారు. ఇంకా గ్రానైట్ లారీలు మా స్టేషన్ వద్ద ఉన్నాయి.

వరద బాధితులకు రూ.1.27 కోట్ల భారీ విరాళం

ఎమ్మెల్యే బీఎన్ నేతృత్వంలో లోకేష్‌కు అందజేత

సగం సమకూర్చిన టీడీపీ ఎస్ఎన్‌పాడు నేతలు

మరో సగం గ్రానైట్ ప్రతినిధులది


విరాళాలు అందజేసిన టీడీపీ నేతలతో లోకేష్, ఎమ్మెల్యే బీఎన్

ఒంగోలు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): గత నెలలో సంభవించిన వరదల్లో తీవ్రంగా నష్టపోయిన విజయవాడ నగరవాసులను ఆదుకునేందుకు సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ శ్రేణులు భారీ విరాళం అందజేశారు. ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ నేతృత్వంలో మొత్తం రూ.1,27,34,809ను శుక్రవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్‌కు అందజేశారు. వరద బాధితులకు బాసటగా నిలవాలని ఎమ్మెల్యే తన నియోజకవర్గ ప్రజలకు 20 రోజుల క్రితం విజ్ఞప్తి చేశారు. దానిపై స్పందించిన పలువురు మండల, గ్రామ స్థాయి నాయకులు స్వచ్ఛందంగా తమ వంతుగా ఇవ్వడంతోపాటు సామాజికంగా వసూలు చేశారు అలా సుమారు రూ.67.35 లక్షలు రాగా మరో రూ.60లక్షల మొత్తాన్ని చీమకుర్తి ప్రాంత గ్రానైట్ పరిశ్రమ ప్రతినిధులు సమకూర్చారు. ఆ మొత్తం రూ.1.27 కోట్లను నియోజకవర్గ నాయకులు, గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి వెళ్లి మంత్రి లోకేష్‌కు శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే అందజేశారు. లోకేష్‌ను కలిసిన వారిలో బొమ్మాజీ అనిల్, బొమ్మినేని రామాంజనేయులు, మన్నం ప్రసాద్, వీరయ్యచౌదరి, మద్దినేని హరిబాబు, మండవ జయంత్‌బాబు, ఆరికట్ల సుమతి, గొట్టిపాటి రాఘవరావు, తేళ్ల మనోజ్, అడకా స్వాములు ఉన్నారు.

నిర్వీర్యంగా సంపద తయారీ కేంద్రాలు

- ప్రభుత్వ నిధులు వృథా
- నేడు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా..
- వినియోగంలోకి తీసుకురావాలంటున్న గ్రామాల ప్రజలు



వలేటివారిపాలెంలో నిరుపయోగంగా ఉన్న సంపద తయారీ కేంద్రం

వలేటివారిపాలెం, అక్టోబరు 11: గ్రామాల్లో లభించే వ్యర్థాలు, చెత్తాచెదారంతో సందను సృష్టించాలన్న ఉద్దేశంతో గత టీడీపీ ప్రభుత్వ హాయాంలో ప్రతి గ్రామ పంచాయతీల్లో సంపద తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. వాటిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొచ్చి సక్రమంగా కొనసాగేలా నడిపేది. 2019లో అధి కారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ కేంద్రాలను నిర్వహణను గాలికి వదిలేసింది. అప్పటినుంచి లక్షలు వెచ్చించి చేపట్టిన నిర్మాణాలు నిరుపయోగంగా దర్శనం ఇస్తున్నాయి.

మండలంలోని వివరాలు ఇలా..

21గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో 16గ్రామ పంచాయతీల్లో సంపద తయారు కేంద్రాలు ఉన్నాయి. ఆయా పంచాయతీలు ఆధ్వర్యంలో సుమారు 60మంది హరితరాయబా రులు పనిచేసేవారు. పల్లెల్లోని చెత్తాచెదారం వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేవారు. వ్యర్థాలను సంపద కేంద్రాలకే తరలించి తడి చెత్తాతో సేంద్రియ ఎరువులను తయారు చేసేవారు. ఇలా ఎంతో కొంత పంచాయతీలకు ఆదాయం వచ్చేది. ఇంతటి ఉన్నతాశయాలతో ఏర్పాటు చేసిన కేంద్రాలు నేడు మందుబాబులు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. లక్షలు వెచ్చించి నిర్మించినా వాటి ప్రయోజనాన్ని గత వైసీపీ ప్రభుత్వం గుర్తించలేక పోయిందని గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా వీటిని వినియోగంలోకి తెచ్చి పంచాయతీలకు అదనపు ఆదాయాన్ని తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడాలి

కందుకూరు అక్టోబరు 11 : ఎస్సీ వర్గీకరణ క్రిమిలేయర్‌కు, రాజ్యాంగ పరిరక్షణకు వ్యతిరేకంగా మాల సోదరులందరూ పోరాడాలని మాల ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉలవపాడు మండలంలోని కరేడులో మాల ఉద్యోగుల సంఘం నిర్వహించిన ఈ సదస్సుకు పాలేటి సుబ్బారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కోర్ కమిటీ కన్వీనర్, ఉమ్మడి ప్రకాశం జిల్లా మాల ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు చిటితోటి శ్రీరాములు, సామాజిక వేత్త సంఘ సలహాదారు పాలేటి కోటేశ్వరరావు పొనుగోటి రామారావు పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న మాల ఉద్యోగుల సంఘం నాయకులు

మృతురాలి పేరుతో వ్యక్తిగత రుణం

- బజాజ్ ఫైనాన్స్ ఉద్యోగి నిర్వాకం
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

కందుకూరు, అక్టోబరు 11 : చనిపోయిన వ్యక్తి పేరు మీద నెల్లూరు జిల్లా కందుకూరులోని బజాజ్ ఫైనాన్స్‌కు చెందిన వ్యక్తులు లోన్ కొట్టేసిన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పట్టణంలోని కోటారెడ్డినగర్‌లో ఉంటున్న ఉన్నజడ కోటయ్య భార్య మరియమ్మ ఈ ఏడాది ఏప్రిల్‌లో మృతి చెందింది. బజాజ్ ఫైనాన్స్‌లో ఖాతా ఉండడంతో అక్కడ పని చేసే వలేటివారిపాలెం మండలం కళవళ్ల గ్రామానికి చెందిన కూనిపోగు వెంగయ్య అనే వ్యక్తి మరియమ్మ చనిపోయినట్టు తెలుసుకున్నాడు. ఈ నేపథ్యంలో జూన్ 26వ తేదీన మరియమ్మ ఆధార్ కాపీతో ఓ నకిలీ వ్యక్తిని తీసుకెళ్లి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో మరియమ్మ పేరిట కొత్త ఖాతా తెరిచి బజాజ్ ఫైనాన్స్ నుంచి రూ.3.27 లక్షల వ్యక్తిగత రుణం పొంది, నగదు డ్రా చేసుకున్నారు. అయితే, మరియమ్మ పేరిట రుణం ఇచ్చినట్టు బజాజ్ ఫైనాన్స్ నుంచి నెల రోజుల క్రితం బాధితుల ఇంటికి లెటర్ వెళ్లింది. దీంతో నిర్ఘాంతపోయిన కుటుంబసభ్యులు బజాజ్ ఫైనాన్స్ కంపెనీకి వెళ్లి విచా రించారు. వారి నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో శుక్రవారం కందు కూరు పోలీస్‌స్టేషన్‌లో మరియమ్మ కుమారుడు దిలీప్ ఫిర్యాదు చేశాడు.

నూతన వస్త్రాల పంపిణీ



నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు

కందుకూరు, అక్టోబరు 11 : స్థానిక శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పట్టణ వీధుల్లోని నిరాశ్రయులకు శుక్రవారం మధ్యాహ్న భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. విజయదశమి సందర్భంగా దాతల సహకారంతో సుందరయ్యనగర్‌ని ఆడపిల్లలకు నూతన వస్త్రాలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోనుగుంట వేణుగోపాలరావు (శ్వేత స్టూడియో)మాట్లాడారు. రవ్వా శ్రీనివాసులు ప్రతి ఏడాదిఈ సేవ కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు, చీదెళ్ల కృష్ణ, ఇనుమూరి శ్రీనివాసులు, కోటా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కావలి: స్థానిక ఆర్టీసీ డిపోలోని 15మంది పొరుగు సేవ సిబ్బందికి డిపో మేనేజరు రాపూరు శ్రీనివాసులు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డీ.రవిప్రకాష్, అయ్యప్ప ఆలయ నిర్వహణ కమిటీ బాధ్యులు, విశ్రాంత ఎల్ఐసీ అధికారి రవీంద్రనాథ్‌లు ఉన్నారు.



దుస్తులు అందచేస్తున్న ఆర్టీసీ డీఎం తదితరులు

జయజయహే మహిషాసుర మర్దిని..

- వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు
- భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు



ఉదయగిరి రూరల్ :శ్రీమహాకాళిదేవి అలంకరణలో సంతానలక్ష్మిదేవి

అల్లూరు: స్థానిక కన్యకాపరమేశ్వరి మహిషాసురమర్దిగా దర్శనమిచ్చా రు. అల్లూరు కన్యకాపరమేశ్వరి, దసరా ఆయలం, కలుగోళమ్మ, గంగమ్మ, పో లేరమ్మ ఆలయాల్లో భక్తులు ప్రత్యేకపూజలు చేశారు. నార్తుమోపూరు మహాలక్ష్మమ్మ, ఇస్కపల్లి గంగమ్మకు విశేష పూజలు నిర్వహించారు.

కలిగిరి: తెల్లపాడు భద్రకాళి అమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తుల కు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా సామూహిక కుంకుమార్చన, దీపోత్స వం, పూజ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కందుకూరు: స్థానిక కోవూరు రోడ్డులోని దుర్గామాత భక్తులకు మహి షాసురమర్దినిగా దర్శన మిచ్చారు. అర్చకులు కోవూరు మాధవరావు అష్టోత్తరం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. చల్లా మధుసూదనరావు ధర్మప త్ని రమాదేవి వారి కుటుంబసభ్యులు ఉభయదాతలుగా వ్యవహరించారు. యడ్ల మాధవరెడ్డి, ధర్మపత్ని సుధీరా భక్తలకు అన్న ప్రసాదాలు చేశారు.

చిట్రగుంట: విశ్వనాథరావుపేట కోదండ రామాలయంలోని రాజరాజేశ్వరి అమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచారు. రామస్వామి పాలెం జ్ఞాన ప్రసూనాంబ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో వ్యవస్థాపకులు బత్తుల రవిచంద్ర భక్తులకు అన్నసంతర్పణ చేపట్టారు.

లింగసముద్రం: మొగిలిచెర్ల దుర్గామాత అమ్మవారు భక్తులకు మహిషాసురమర్దిని రూపంలో దర్శనమిచ్చారు. భక్తులు అభిషేకం, కుంకుమార్చన చేసి పూజలుశారు. కార్యక్రమం లో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు: పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో, ఉత్తర బలిజవీధిలో జ్వాలాముఖి ఆలయంలో అమ్మవారు మహిషాసురమర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణ సమీపంలో తిరునాళ్ళ తిప్పలోని కాశీనాయన ఆశ్రమ ఆవరణలో ఉన్న దేవస్థానంలో అమ్మవారు భద్రకాళీ అలంకరణలో, శివాలయంలో అన్నపూర్ణాదేవి మహాకాళీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు విశేష పూజలు, కుంకు మార్చన నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అంద చేశారు.

ఉదయగిరి రూరల్: పట్టణంలోని పార్వతీ పరమేశ్వరాలయం, శ్రీసంతాన లక్ష్మీదేవి ఆలయాల్లో అమ్మవారు శ్రీమహిషాసురమర్దిని దేవి, శ్రీమహాకాళిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్ర సాదాలు పంచి పెట్టారు.



వరికుంటపాడు : సిద్ధిధాత్రి అలంకరణలో మానసాదేవి

వరికుంటపాడు: తూర్పురొంపిదొడ్ల మానసాదేవి ఆలయంలో అమ్మ వారు సిద్ధిధాత్రి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వరికుంటపాడు నాగారపమ్మ మహిషాసురమర్ధిని అలంకరణలో దర్శనమి చ్చారు.

సంగం : సంగమేశ్వరాలయంలోని అమ్మవారు మహిషాసురమర్ధినిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు ప్రత్యేక పూజలు, పల్లకీసేవ నిర్వహించారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

కావలి టౌన్, అక్టోబరు 11: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని కలుగోళశాంభవి మహిషా సురమర్ధిని అలంకరణలో దర్శనమిచ్చి సింహవాహన సేవలు అందుకున్నారు. పాతూరు శివాలయంలో దుర్గాభ్రమరాంబ మహిషాసుర మర్దినిగా విష్ణాలయం రాజ్యలక్ష్మీ వీరలక్ష్మీగా, వడ్డెపాలెం కనక దుర్గాదేవి మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ముసునూరులోని మహాలక్ష్మమ్మ రాజరాజేశ్వరి దేవిగా దర్శనమిచ్చారు. హనుమత్ క్షేత్రంలో దుర్గాదే విని మహిషాసురమర్దిని అలంకరణ చేపట్టారు.



ఉదయగిరి రూరల్: మహిషాసురమర్దిని అలంకరణలో..



కావలి టౌన్: రాజరాజేశ్వరిదేవి అలంకరణలో మహాలక్ష్మమ్మ



కందుకూరు: మహిషాసురమర్దినిగా దుర్గా అమ్మవారు



లింగసముద్రం: మహిషాసురమర్దిని రూపంలో దుర్గామాత



కలిగిరి: మహిషాసురమర్దినిగా భద్రకాళి



కావలి టౌన్: మహిషాసురమర్దినిగా కలుగోళ శాంభవి

రాళ్లపాడుకు 1.5 టీఎంసీల నీరు వచ్చేలా చూస్తాం



లింగసముద్రం: గంగమ్మకు జలపూజ చేస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు: మంత్రి లోకేష్‌కు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

లింగసముద్రం, అక్టోబరు 11: మంత్రులు పి.నారాయణ, ఆనం రాంనారాయణరెడ్డి, నిమ్మల రామానాయుడుల సహకారంతో సోమశిల నుండి ప్రాజెక్టుకు రావాల్సిన 1.5 టిఎంసీల నీరు వచ్చేలా చూస్తామని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన రాళ్లపాడు ప్రాజెక్టును సందర్శించి గంగమ్మకు జలపూజ నిర్వహించి పుష్పం, ఫలం, చీర సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రాజెక్టులో ప్రస్తుత ఉన్న నీటిమట్టం, సోమశిల నుండి ప్రాజెక్టులోకి ఏ మేరకు నీరు వస్తుంది అని డీఈ హజరత్తయ్యను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అడిగారు. ఈ ప్రాజెక్టుతో రైతులకు సాగు, తాగు నీటి సమస్యలు లేకుండా కృషి చేస్తామన్నారు. ఉత్తర కాలువలో నీరు వచ్చేందుకు అడ్డంకులు ఉంటే ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇరిగేషన్ చెరువుల మరమ్మతులకు రూ.300 కోట్లు విడుదల చేశారని అందులో రాళ్లపాడు ప్రాజెక్టుకు రూ.35లక్షలు విడుదల అయినట్లు తెలిపారు. ఈ నిధులతో కాలువల మరమ్మతులు, ఇతర పనులకు వినియోగిస్తామన్నారు. రాళ్లపాడు ఆయకట్టుకు నీరేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈలు చంద్రమౌళి, సింధూజ, టీడీపీ మండలాధ్యక్షులు వేముల గోపాలరావు, తెలుగు రైతు అధ్యక్షులు మద్దెల రామారావు, నేతలు అడపా రంగయ్య, గాలంకి ప్రసాద్, సోంపల్లి మనోహర్, గొర్రెపాటి సాంబయ్య, కొండయ్య, కొండపనాయుడు పాల్గొన్నారు.

కలిగిరి: సోమశిల ఉత్తర కాలువ ఆధునీకరణ పనులకు రూ.150 కోట్లు ప్రతిపాదనలు పంపామని నిధులు మంజూరు అయిన వెంటనే పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన కలిగిరి సమీపంలోని జిర్రావారిపాలెం వద్ద ఉత్తర కాలువను పరిశీలించారు. ఈ ప్రాంతంలో కాలువపై అడ్డుకట్టగా తూములు వేసి మట్టి బ్రిడ్జి నిర్మాణం చేసి ఉండటంతో నీరు ప్రవాహ వేగం తగ్గడం, అదేవిధంగా పలు చోట్ల ఉత్తర కాలువ పూడిపోయి ఉండటాన్ని గమనించారు. ఈ సమస్యతో నీరు రాళ్లపాడు వరకు రావడానికి ఆలస్యం అవుతుందని చెప్పారు. మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్ లతో కలిసి ఉత్తరకాలువ క్రింద సాగుచేస్తున్న రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ప్రస్తుతం ఉత్తరకాలువపైన అవసరమైన చోట బ్రిడ్జి నిర్మాణాలను చేపడతామన్నారు. కార్యక్రమంలో రాళ్లపాడు రిజర్వాయర్ డీఈ హజరత్తయ్య, టీడీపీ మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి, పూసాల వెంగపనాయుడు, కొప్పోలు కొండలరావు, బొగ్గవరపు వేణు, లెక్కల రాంబాబు, జిర్రా పెద అంకిరెడ్డి పాల్గొన్నారు.

కందుకూరు: నియోజకవర్గ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఐటీ, విద్యామంత్రి నారా లోకేష్‌ను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. శుక్రవారం ఆయన మంత్రి లోకేషను కలిసి నియోజకవర్గంలోని దాతలు విజయవాడ వరద బాధితులకు అందించిన రూ.4,65,726ల విరాళాన్ని అందజేశారు. నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలిపే ప్రక్రియను వీలైనంత త్వరగా ప్రారంభించేలా చూడాలని లోకేష్‌ను కోరారు. రామాయపట్నం ప్రాంతంలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఆయిల్ రిఫైనరీ ఏర్పాటు చేసేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జగనన్న లేఅవుట్‌లో అలంకారప్రాయంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

- రూ.కోట్ల ప్రజాధనం వృథా



ఉదయగిరి మండలం కొండాయపాళెం జగనన్న లేఅవుట్‌లో అలంకారప్రాయంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

ఉదయగిరి రూరల్, అక్టోబరు 11: పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా గత వైసీపీ ప్రభుత్వం జగనన్న కాలనీల్లో విద్యుత్ సరఫరాకు వ్యయం చేసిన కోట్ల రూపాయల నిధులు వృథాగా మారాయి. ఈ దుస్థితి జిల్లాలోని అన్ని మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో నెలకొంది. అప్పట్లో పాలకులు, ఉన్నతాధికారుల నుంచి ట్రాన్స్‌కో అధికారులకు వచ్చిన వత్తిళ్ల దృష్ట్యా కనస్ట్రక్షన్ ఇంజనీరింగ్ అధికారులు హడావుడిగా ఏర్పాటుచేసిన స్తంభాలు, తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు అలంకారప్రాయంగా మారాయి. జగనన్న కాలనీలు నివాసయోగ్యంగా లేకపోవడం, మౌలిక వసతులు లేని కారణంగా లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునేందుకు ఇష్టపడలేదు. ఇళ్ల నిర్మాణం కొన్ని ప్రదేశాల్లో గుత్తేదారులకు ఇవ్వడంతో వారు నాసిరకంగా అసంపూర్తి నిర్మాణాలు చేపట్టి వదిలేశారు. కొన్ని లేఅవుట్లతో ఇళ్ల నిర్మాణాలు పూర్తికాకపోవడంతో బేస్‌మట్టాలు, మొండిగోడలే దర్శనమిస్తున్నాయి. రూ.కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు, తీగలు దిష్టిబొమ్మలను తలపిస్తున్నాయి. కొన్ని లేఅవుట్లలో స్తంభాలు సక్రమంగా ఏర్పాటు చేయకపోవడంతో ఒరిగిపోతున్నాయి.



లేవుట్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్‌లు

వసతులు కల్పించక నిరుపయోగం..



మొగిలిచెర్లలో లక్షలాది రూపాయలతో నిర్మించిన గ్రామ సచివాలయం, హెల్త్ క్లినిక్ సెంటర్, రైతు సేవా కేంద్రం భవనాలు నిరుపయోగంగా ఉన్నాయి. ఈ భవనాలలో మౌలిక వసతులను కల్పించకుండా, విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయ కుండానే 2021న ప్రారంభిం చారు. అప్పటి నుండి నేటివరకు వారు పంచాయతీ కార్యాలయంలోనే విధులు నిర్వహిస్తున్నారు. రాత్రివేళ ఆకతాయిలు అసాంఘిక పనులకు పాల్పడు తున్నారు.

\- లింగసముద్రం

పేరుకే కలెక్షన్ సెంటర్



స్థానిక వెలుగు కార్యాలయ వెనుక భాగంలో కూరగాయలు, పండ్లు, ధాన్యం సేకరణకు గత వైసీపీ ప్రభుత్వం రూ.15లక్షల వ్యయంతో సేకరణ కేంద్రం (కలెక్షన్ సెంటర్) నిర్మాణ పనులను ప్రారంభించింది. అందులో 11.25 లక్షలు ప్రభుత్వం రాయితీ ఇవ్వగా రూ.3.75 లక్షలు ఎప్‌పీఓ అందిస్తుంది. అయితే సేకరణ కేంద్ర నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. సేకరణ కేంద్రానికి పునాదులు వేసి ఐరన్ పైపులతో పైన రేకులు మాత్రమే ఏర్పాటు చేశారు. మిగిలిన మూడు వైపులా గోడలు నిర్మించలేదు. దీంతో రైతులు తమ పండించిన కూరగాయలు, ధాన్యం, పండ్లు పంటలు గ్రేడింగ్ చేసుకొని మార్కెట్‌కు తరలించే అవకాశం లేకుండా పోయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

\- వలేటివారిపాలెం

నత్తనడకన పనులు..



అమ్మపాలెం, కొండసముద్రం గ్రామాల్లో మినహా మిగిలిన 13గ్రామాల పరిధిలో వైసీపీ ప్రభుత్వం పాల సేకరణ కేం ద్రాలు నిర్మాణ పనులు చేపట్టారు. ఒక్కో కేంద్ర భవన నిర్మాణానికి రూ.18 లక్షలు నిధులు మంజూరు చేసింది. అయితే నిర్మాణాలలో ఆశించిన పురో గతి కనిపించ లేదు. పథకం పనులు ప్రారంభించి మూడేళ్లయినా ఇంకా అసంపూర్తిగానే దర్శనం ఇస్తున్నాయి. మండలానికి 15పాలసేకరణ కేంద్రాలు మంజూరు 2మాత్రమే పూర్తయ్యాయి. మిగిలిన 13పాలసేకరణ కేంద్రాలు పనులు నిలిచి లక్షలాది రూపా యలు ప్ర జాధనం వృథా అయ్యింది.

\- వలేటివారిపాలెం